విశాలాంధ్ర

ప్రకాశం
బాపట్ల

సోమవారం 22 జనవరి 2024 8 పేజీలు

ఒంగోలులో వేడెక్కిన రాజకీయం

- ఎన్నికల ప్రచారాన్ని తలపించిన దామచర్ల పుట్టినరోజు వేడుకలు
- నేడు బాలినేని ఆధ్వర్యంలో భారీ ర్యాలీ
- పోటాపోటీగా ప్రచార కార్యక్రమాలు
- ఒంగోలంతా ఫ్లెక్సీల మయం

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : ఒంగోలులో రాజకీయ వాతావరణం వేడెక్కింది. సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో రాజకీయ నేతలు ప్రతి కార్యక్రమాన్ని ఎన్నికల ప్రచారం హోరెత్తే విధంగా కార్యక్రమాలు చేపడుతున్నారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఒంగోలు మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ పుట్టినరోజును పురస్కరించుకొని శనివారం ఒంగోలులో భారీ ప్రదర్శన చేశారు. వేలాది మంది టీడీపీ శ్రేణులతో పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించి ప్రధాన రహదారులతో పాటు ప్రతి వీధిలో ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. ప్రతి డివిజన్‌లో తన పుట్టినరోజు సందర్భంగా కేక్‌ను కట్‌చేసి బాణసంచా పేల్చి భారీ అన్నదాన కార్యక్రమాలు, సేవా కార్యక్రమాలు నిర్వహించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా దామచర్ల జనార్ధన్ తన పుట్టినరోజు సందర్భంగా ఒంగోలు నగరంలో భారీ ప్రచార కార్యక్రమాన్ని చేపట్టారు. మరో మూడు నెలల్లో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో తన పుట్టినరోజును ఎన్నికల ప్రచార అస్త్రంగా మలుచుకున్నారు. పార్టీ నాయకులు కూడా ఎక్కడికక్కడ పెద్ద ఎత్తున పాల్గొని ఎన్నికల్లో గెలుపు మాదే అంటూ ప్రచారం చేశారు. దామచర్ల జనార్ధన్ తెలుగుదేశం పార్టీ తరపున వచ్చే ఎన్నికల్లో ఒంగోలు నుంచి బరిలోకి దిగనున్న విషయం విదితమే. దీంతో బాలినేనికి తన పుట్టినరోజు సవాల్ విసిరినట్లు ప్రచార కార్యక్రమాలు చేపట్టడం విశేషం.

నేడు బాలినేనికి భారీ స్వాగత ఏర్పాట్లు

ఒంగోలు పట్టణంలో 24 వేల మందికి ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు ప్రభుత్వంపై పోరాడి 200 కోట్ల రూపాయలను నిధులను విడుదల చేయించుకున్న బాలినేని శ్రీనివాసరెడ్డి నేడు ఒంగోలు రానున్నారు. దీంతో ఒంగోలు నేతలు పేదల సొంతింటికల సాకారం చేసిన వాసన్నకు స్వాగతం పేరుతో నగరమంతా వైసీపీ ఫ్లెక్సీలను నింపేశారు. గత 15 రోజుల తరువాత ఒంగోలు వస్తున్న బాలినేనికి భారీ స్వాగత ఏర్పాట్లతో పాటు నగరంలో ప్రధాన వీధుల్లో భారీ ర్యాలీ చేపట్టేందుకు సర్వం సిద్ధం చేశారు. ఇటీవల బాలినేని పార్టీ తీసుకున్న నిర్ణయాల పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన విషయం విదితమే. చివకు జగన్మోహన్‌రెడ్డిపై పోరాడి తన పంతాన్ని నెగ్గించుకున్నారు. కనిగిరితో పాటు పలు నియోజకవర్గాల్లో తాను సూచించిన అభ్యర్థుల ఎంపిక చేసే విధంగా జగన్మోహన్‌రెడ్డితో ఒప్పించుకున్నారు. ఎంతోకాలంగా పెండింగ్‌లో ఉన్న ఒంగోలులోని ఇళ్ల స్థలాల పరిష్కారానికి నిధులను రాబట్టగలిగారు. ఇక బాలినేని వచ్చే ఎన్నికల్లో ఒంగోలు నుంచి పోటీ చేస్తారా గిద్దలూరు నుంచి పోటీ చేస్తారా అనేది సస్పెన్షన్‌గా ఉంది. అయితే ఒంగోలులో ఇళ్ల స్తలాల కోసం నిధులు విడుదల చేయడంతో వచ్చే ఎన్నికల్లో మరోసారి ఒంగోలు నుంచి వైసీపీ తరపున పోటీ చేసేందుకు లైన్ క్లియర్ అయ్యింది. ఈ నేపథ్యంలో మరోసారి బాలినేని తన సత్తాను నిరూపించుకునే విధంగా భారీ ర్యాలీ నిర్వహించాలని నిర్ణయించుకున్నారు. దీంతో ఒంగోలు నగరంలో ఆదివారం మధ్యాహ్నంకే వైసీపీ ఫ్లెక్సీలు దర్శనమిచ్చాయి. ఏ వీధిలో చూసినా పెద్దపెద్ద హోర్డింగ్, ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. ఇక ఎన్నికల్లో సమీపిస్తున్న నేపథ్యంలో ఒంగోలులోనే ఉండి రాజకీయ చక్రాన్ని తిప్పేందుకు సిద్ధమయ్యారు.

ఫ్లెక్సీల రగడ

గత రెండు రోజుల నుంచి ఒంగోలు కార్పొరేషన్ పరిధిలో ఫ్లెక్సీల రగడ రాసుకుంది. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధన్ పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం, శనివారం ఒంగోలు నగరమంతా తెలుగుదేశం నేతలు ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. ఎక్కడ చూసినా పసుపు ఫ్లెక్సీలు దర్శనమిచ్చాయి. తెల్లారే సరికి రోడ్డుమీద తెలుగుదేశం పార్టీ నేత జనార్ధన్ తొలగి మాజీ మంత్రి బాలినేని ఫ్లెక్సీలు దర్శనమిచ్చాయి. వాసన్నకు స్వాగతమంటూ నగరమంతా బాలినేని ఫ్లెక్సీలు దర్శనం ఇవ్వడంతో తెలుగుదేశం పార్టీ తమ్ముళ్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మేము ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను తొలగించి ఆ స్థానంలో బాలినేని ఫ్లెక్సీలు ఎలా పెడతారంటూ స్థానికంగా ఎక్కడికక్కడ వివాదాలు చోటు చేసుకుంటున్నాయి. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ తరపున జనార్ధన్, వైసీపీ తరపున బాలినేని మరోసారి పోటీకి లైన్ క్లియర్ అయిన నేపథ్యంలో ఇరు పార్టీల నేతలు ఫ్లెక్సీలతో బలప్రదర్శనకు దిగారు.

నేడో రేపో వైసీపీ ఐదవ జాబిత

జిల్లాలో మూడు నియోజకవర్గాల్లో పెండింగ్‌లో ఉన్న అభ్యర్థులను ప్రకటించే అవకాశం

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున వచ్చే ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల జాబితాను విడతల వారీగా ఆ పార్టీ ప్రకటిస్తున్న విషయం విధితమే. ఇప్పటికే నాలుగు జాబితాలు విడుదల చేశారు. నేడో రేపో ఐదవ జాబితా విడుదల చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఇప్పటి వరకు కొండేపి, సంతనూతలపాడు, యర్రగొండపాలెం, దర్శి, కనిగిరి నియోజకవర్గాల అభ్యర్థుల పేర్లను ప్రకటించారు. పెండింగ్‌లో ఉన్న ఒంగోలు, గిద్దలూరు, మార్కాపురం నియోజకవర్గాల అభ్యర్థుల పేర్లు ప్రకటించాల్సి ఉంది. ఐదవ జాబితాలో ఈ మూడు నియోజకవర్గాలకు సంబంధించి పేర్లు ప్రకటించే అవకాశం ఉంది. ఒంగోలు నుంచి మాజీ మంత్రి బాలినేని, మార్కాపురం నుంచి స్థానిక ఎమ్మెల్యే కుందూరు నాగార్జునరెడ్డి పేర్లకు లైన్ క్లియర్ అయ్యింది. ఇక గిద్దలూరు నియోజకవర్గం నుంచి ఎవరు బరిలోకి దిగుతారన్నది ప్రశ్నార్థకంగానే ఉంది. మరోసారి అన్నా రాంబాబు మిగతా 2 లో ...

ఎయిడెడ్ ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతా

ఎమ్మెల్సీ కల్పలత రెడ్డి హామీ

విశాలాంధ్ర-ఒంగోలు : ఎయిడెడ్ ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి వాటి పరిష్కారానికి తన వంతు సహకారం అందిస్తానని ఎమ్మెల్సీ కల్పలతారెడ్డి హామీ ఇచ్చారు. అమరావతిలోని డోలాస్ నగర్ నందు ఎమ్మెల్సీ కల్పలత రెడ్డి అధ్యక్షతన సమావేశం ఆదివారం నిర్వహించారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ ఎయిడెడ్ కుటుంబ సభ్యులకు కారుణ్ని యామకాల జీవో విడుదలకు, ఎయిడెడ్ పాఠశాలలో పనిచేసే 2300 మంది సిబ్బందికి ఆరోగ్యకార్డులు మంజూరుకు, ప్రభుత్వంలో విలీనమైన ఎయిడెడ్ ఉపాధ్యాయులకు సర్వీస్ కేటాయింపుకు, ఎయిడెడ్ మిగతా 2 లో ...

వైసీపీ ప్రభుత్వం ఇంటికెళ్తేనే రాష్ట్రం అభివృద్ధి

టీడీపీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ నూకసాని బాలాజీ ధ్వజం

విశాలాంధ్ర-ఒంగోలు : వైసీపీ ప్రభుత్వం ఇంటికి వెళ్తేనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని, చంద్రబాబు ప్రభుత్వం ఏర్పాటుతో రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, జిల్లా ప్రజా పరిషత్ మాజీ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ అన్నారు. ఆదివారం స్థానిక ప్రకాశం జిల్లా పార్టీ కార్యాలయం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నూకసాని మాట్లాడుతూ ఐదేళ్లలో ఆదాయం పెరగలేదని, రాష్ట్రం అప్పులపాలు ఐపోయిందని, నిరుద్యోగులకు ఉద్యోగాలు రాలేదు అని నూకసాని విమర్శించారు.వైసీపీ ప్రభుత్వం వచ్చాక బాదుడే బాదుడుతో పన్నులు, నిత్యావసర వస్తువుల ధరలు పెంచుకుంటూ పోయారని ఆవేదన వ్యక్తంచేశారు. సంక్రాంతి కానుక, క్రిస్ మస్ గిఫ్ట్, రంజాన్ తోఫాలు ఏమయ్యాయని నూకసాని ప్రశ్నించారు. తెలుగుదేశం అధికారంలో ఉన్నప్పుడు నాణ్యమైన మద్యం సరఫరా చేశామని, ఇప్పుడు అధిక ధరలకు పిచ్చి మందు అమ్ముతూ ప్రజల ఆరోగ్యాలతో ఆడుకుంటున్నారని నూకసాని మిగతా 2 లో ...

సోషలిస్టు విప్లవ రాజ్య స్థాపకుడు లెనిన్

శత వర్ధంతి కార్యక్రమాల్లో సీపీఐ నేతలు

ఒంగోలు : ఒంగోలులోని మల్లయ్య లింగం భవన్‌లో లెనిన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న సీపీఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ

-విశాలాంధ్ర, ఒంగోలు

బాపట్ల టౌన్ : ఏఐటీయూసీ కార్యాలయంలో లెనిన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న సీపీఐ జిల్లా సీనియర్ నాయకులు జేబీ శ్రీధర్ తదితరులు

-విశాలాంధ్ర, బాపట్ల టౌన్

2లో

ఇంటికెళ్తేనే రాష్ట్రం అభివృద్ధి

(మొదటిపేజీతరువాయి)

విమర్శించారు. వైసీపీ ప్రభుత్వం వచ్చాక నాసిరకం మద్యం వచ్చింది, జగన్.. మందుబాబులను కూడా మోసం చేశారు. మద్య నిషేధం చేశాకే ఓటు అడుగుతానని జగన్ చెప్పారని కానీ మందుబాబులను తాకట్టుపెట్టి అప్పులు తెచ్చారని నూకసాని ఎద్దేవా చేశారు. జగన్ ప్రభుత్వంలో ఆర్టీసీ ఛార్జీలు పెంచారు.. కరెంట్ ఛార్జీలు పెంచారని, చెత్తపై పన్ను వేసిన చెత్త ముఖ్యమంత్రిగా జగన్ చరిత్రలో నిలిచారని నూకసాని ఎద్దేవా చేశారు. టీడీపీ ఐదేళ్లపాటు పైసా కూడా కరెంట్ ఛార్జీలు పెంచలేదని, జగన్ వివిధ పేర్లు పెట్టి కరెంట్ ఛార్జీలు పెంచారని, 200 యూనిట్లలోపు కరెంట్ ఉచితం అన్నారు కానీ ఇవ్వలేదని నూకసాని విమర్శించారు. పంట కాలువల్లో నీళ్లకు బదులు రైతుల కన్నీళ్లు పారుతున్నాయని, రైతులు ఉపాధి కోసం బయట ఊళ్లకు వెళ్లి బతకాల్సి వస్తుందని నూకసాని ఆవేదన వ్యక్తంచేశారు. వైసీపీ పాలనలో నష్టపోయింది.. బడుగు, బలహీనవర్గాలే, వైసీపీ నేతల వేధింపులతో ఎస్సీలు ఆత్మహత్య చేసుకున్నారని నూకసాని విచారం వ్యక్తం చేశారు. 29 మంది దళిత ఎమ్మెల్యేలను బదిలీ చేశారని నూకసాని విమర్శించారు. కబ్జా చేసినవారికే న్యాయం చేసే ప్రభుత్వం ఇదని, భూరక్షణ చట్టం అమల్లోకి వస్తే మీ భూములు గోవిందా.. గోవిందా అని నూకసాని అన్నారు. టీడీపీ వచ్చాక భూరక్షణ చట్టం రద్దు చేస్తామని నూకసాని స్పష్టం చేశారు. డంపింగ్ యార్డ్ లో వేయాల్సిన చెత్త మరో ఊరిలో వేస్తారా? అని వైసీపీ అభ్యర్థుల మార్పు పై నూకసాని ఘాటుగా వ్యాఖ్యానించారు. ఓటు ద్వారా వైసీపీకి తగిన బుద్ధి చెప్పాలని ప్రజలకు డాక్టర్ నూకసాని బాలాజీ విజ్ఞప్తి చేశారు. ఈ పత్రికా సమావేశ కార్యక్రమంలో జిల్లా మీడియా కోఆర్డినేటర్ బెజవాడ మురళీకృష్ణ పాల్గొన్నారు.

నేడో రేపో వైసీపీ ఐదవ జాబిత

(మొదటిపేజీతరువాయి)

తిరిగి పోటీ చేస్తానని బాలినేని కలిసి తన అభిప్రాయాన్ని వెల్లడించారు. గతంలో వచ్చే ఎన్నికలకు పోటీకి దూరంగా ఉంటానని అన్నా రాంబాబు ప్రకటించిన విషయం విదితమే. ప్రస్తుతం గిద్దలూరు నియోజకవర్గంలో మారుతున్న రాజకీయ పరిణామాల నేపథ్యంలో మరోసారి తాను పోటీకి అవకాశం ఇవ్వాలని అన్నా రాంబాబు కోరుతున్నట్లు సమాచారం. అయితే అధిష్ఠానం ఆయనకే అవకాశం ఇస్తుందా లేదా కొత్త అభ్యర్థిని పరిశీలిస్తున్నారా అనేది పెండింగ్‌లో ఉంది. నేడో రేపో విడుదల కానున్న ఐదవ జాబితాలో ఒంగోలు మార్కాపురం అభ్యర్థుల పేర్లు ఉండే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది.

ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతా

(మొదటిపేజీతరువాయి)

పాఠశాలల్లో పనిచేసే తెలుగు హిందీ పండితులు పిఈటిలకు పదోన్నతి సౌకర్యం కల్పినకు, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో సమానంగా ఎయిడెడ్ పాఠశాలల్లో చదివి విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పిను తన వంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ టీచర్స్ గిల్డ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎల్కే చిన్నప్ప, ప్రతినిధి ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు.

సోషలిస్టు విప్లవ రాజ్య స్థాపకుడు లెనిన్

ఘనంగా లెనిన్ శత వర్ధంతి

విశాలాంధ్ర-ఒంగోలు : ప్రపంచంలో తొలిసోషలిస్టు రష్యా రాజ్య వ్యవస్థాపకులు కామ్రేడ్ లెనిన్ 100వ వర్ధంతిని జిల్లా వ్యాపితంగా ఘనంగా నిర్వహించారు. జిల్లాలోని ఒంగోలుతో పాటుగా కనిగిరి, మార్కాపురం, ఎర్రగొండ పాలెంలలో లెనిన్ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఒంగోలులోని మల్లయ్య లింగం భవన్‌లో సైంటిఫిక్ సోషలిస్టు స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో మార్క్సిజం సకల మానవాళికి దిక్సూచి కాబోతుందా అనే అంశం పై సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ప్రముఖ సామాజిక, అర్థశాస్త్ర, సైద్ధాంతిక విశ్లేషకులు డి పాపారావు హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా లెనిన్ చిత్రపటానికి సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ, కమ్యూనిజం పత్రిక ఎడిటర్ ఎంసి వెంకటేశ్వర్లు, సిపిఐ ఒంగోలు నగర కార్యదర్శి పి వి ఆర్ చౌదరి, సైంటిఫిక్ సోషలిస్ట్ స్టడీ సర్కిల్ కన్వీనర్ ఎం వెంకయ్య, ఏఐటీయూసీ జిల్లా గౌరవాధ్యక్షులు ఎస్ డి సర్దార్, సిపిఐ కార్యదర్శివర్గ సభ్యులు ఆర్ వెంకట్రావు, ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కే వీరారెడ్డి, కొండేపి మండల సిపిఐ కార్యదర్శి లక్ష్మి, ఏపీ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు ఎం విజయ, పిడిపి ఎఫ్ బ్యాంక్ చైర్మన్, న్యాయవాది పోతినేని వెంకటేశ్వర్లు తదితరులు లెనిన్ కు నివాళులర్పించారు.

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : సోషలిస్ట్ విప్లవ రాజ్య స్థాపకుడుగా లెనిన్ నేటికీ ప్రజల జీవితాల్లో నిలిచి ఉన్నారని సీపీఐ జిల్లా సీనియర్ నాయకులు జేబీ శ్రీధర్ తెలిపారు. ఏఐటీయూసీ కార్యాలయంలో ఆదివారం లెనిన్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించినారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ 107 సంవత్సరాల క్రితం మానవ సమాజాన్ని పట్టిపీడిస్తున్న రాచరికం, వెట్టి చాకిరి, వలస పాలన విధానం, అంతులేని దోపిడీ, దురాక్రమణ వంటి ఆటవిక పాలన విధానాన్ని అంతం చేయడానికి మార్క్సిజం అనే సిద్ధాంతాన్ని రష్యాలో నెలకొల్పిన వ్యక్తి లెనిన్ అన్నారు. లెనిన్ నాయకత్వంలో రష్యాలో జరిగిన అక్టోబర్ విప్లవం ప్రజా పోరాటాలకు అనుసరింపజేసి శ్రమజీవులు అందర్నీ విప్లవ వైపు నడిపిం చిందన్నారు. లెనిన్ మరణించి నేటికీ వందేళ్లు గడిచిన లెనిన్ జనం హృదయాలలో మెదులుతూనే ఉన్నారన్నారు. దోపిడీ రహిత సమాజాన్ని ఏర్పాటు చేయడానికి ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న ఉద్యమాలకు స్ఫూర్తి ప్రదాతగా నిలిచాడన్నారు. ఆయన ఆశయాల స్ఫూర్తితో పీడిత ప్రజలను పోరాటాల వైపు నడిపి హక్కులు సాధించేవరకు సిపిఐగా ముందుంటామని శ్రీధర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకుడు మామిడి బత్తుల అశోక్, జిల్లా సిపిఐ పార్టీ మహిళా కన్వీనర్ జెల్ది రత్న కుమారి, కార్మికులు పాల్గొన్నారు.

పేదల పెన్నిధి రావులపల్లి చెంచయ్య

వర్ధంతి సభలో మున్సిపల్ చైర్మన్ బాలమురళీకృష్ణ

విశాలాంధ్ర-మార్కాపురం : నమ్మిన సిద్ధాంతం కోసం ఉన్నతమైన ఉద్యోగాన్ని వదులుకొని కమ్యూనిస్టు పార్టీలో చేరి తుది శ్వాస వరకు పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషిచేసిన గొప్ప వ్యక్తి, ఆదర్శప్రాయులు రావులపల్లి చెంచయ్య అని మున్సిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాలమురళీకృష్ణ అన్నారు. స్వర్గీయ రావులపల్లి చెంచయ్య 18వ వర్ధంతి సభ భారత కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (సిపిఐ) ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక ప్రెస్ క్లబ్ లో నియోజకవర్గ పార్టీ కార్యదర్శి అందె నాసరయ్య అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన బాలమురళీకృష్ణ మాట్లాడుతూ పశ్చిమ ప్రకాశంలో తొలితరం కమ్యూనిస్టు పార్టీ నాయకునిగా, ముఖ్యంగా వ్యవసాయ కూలీలు, రైతుల సమస్యలపై అకుంఠిత దీక్షతో పోరాటాలు చేసిన ధన్యజీవి చెంచయ్య అని అన్నారు. వై పాలెం నియోజకవర్గం నుండి సిపిఐ పార్టీ తరపున ఎమ్మెల్యేగా పోటీ చేసి అతి తక్కువ ఓట్లతో చెంచయ్య ఓటమి చెందినప్పటికీ, అధికారంతో సంబంధం లేకుండా ప్రజలతో మమేకమై పలు సమస్యలపై పోరాడిన నాయకులు చెంచయ్య అని ఆయన సేవలను కొనియాడారు. నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి అందె నాసరయ్య మాట్లాడుతూ రావులపల్లి చెంచయ్య చేసిన ప్రజా పోరాటాలు పార్టీ కార్యకర్తలకు స్ఫూర్తిదాయకమని అన్నారు. అయ్యగానిపల్లె, మేడపి తదితర గ్రామాల్లో వ్యవసాయ కూలీలకు భూ పంపిణీ కోరుతూ పెద్ద ఎత్తున ఉద్యమాన్ని చేపట్టి విజయవంతం చేశారని ఆయన అన్నారు. చెంచయ్య ఉన్నత రైతు కుటుంబంలో జన్మించినప్పటికీ అట్టడుగు వర్గాల పక్షపాతిగా ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటాలను కొనసాగించారని ఆయన గుర్తు చేశారు. చెంచయ్య భౌతికంగా మన మధ్య లేకపోయినప్పటికీ ఆయన ఆశయాలు, లక్ష్యాలు ఎప్పుడు మా మదిలో మెదులుతూనే ఉంటాయని నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి అందె నాసరయ్య అన్నారు. ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎస్ కె కాసిం మాట్లాడుతూ చెంచయ్య పోరాటాలు మా తరం కార్యకర్తలకు స్ఫూర్తిదాయకమని అన్నారు. ఈ సందర్భంగా

రావులపల్లి చెంచయ్య చిత్రపటానికి మున్సిపల్ చైర్మన్ బాల మురళీకృష్ణ పార్టీ నాయకులు అందె నాసరయ్య, ఎస్ కె కాశిము తదితరులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షురాలు టి రేణుక దేవి, ఏపీయూడబ్ల్యూజే నాయకులు ఎన్ వి రమణలు పాల్గొన్నారు.

వైసీపీ ప్రభుత్వాన్ని ఇంటికి పంపిద్దాం

- రాష్ట్ర అభివృద్ధికి చంద్రబాబును సీఎం చేద్దాం
- వేగేశన నరేంద్రవర్మ

విశాలాంధ్ర - బాపట్ల : వైసీపీ అరాచక ప్రభుత్వం ఇంటికి పంపించి రాష్ట్ర అభివృద్ధికి నారా చంద్రబాబును సీఎంగా చేసుకుందామని టీడీపీ ఇంచార్జీ వేగేశన నరేంద్రవర్మ తెలిపారు. వేగేశన క్యాంప్ కార్యాలయ నుంచి మీడియాతో మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి ప్రభుత్వం వచ్చిన ఐదేళ్లలో ఆదాయం పెరగలేదని ఉద్యోగాలు రాలేదన్నారు. మాయమాటలతో ప్రభుత్వం ఏర్పడిన తర్వాత బాదుడే బాదుడు అంటూ ప్రజలను పిండేస్తున్నారని విమర్శించారు. చెత్త మీద పన్ను వేసి చెత్త ముఖ్యమంత్రిగా జగన్ చరిత్రలో మిగిలిపోయారన్నారు. తెలుగుదేశం పార్టీ హయాంలో ఏనాడు కూడా కరెంటు చార్జీలు పెంచలేదన్నారు. 200 యూనిట్ల వరకు కరెంటు ఉచితంగా ఇస్తామని చెప్పి జగన్ ప్రజలను మోసం చేశారన్నారు. ఆర్టీసీ బస్సు చార్జీలు, కరెంటు చార్జీలు, నిత్యావసర సరుకుల ధరలను పెంచి ప్రజలను కుని చేస్తున్నారన్నారు. చంద్రన్న హయాంలో ఉన్న సంక్రాంతి కానుక క్రిస్మస్ గిఫ్ట్



రంజాన్ తోఫా ఏమయ్యాయని ప్రశ్నించారు. పంట కాలువలలో నీరు బదులుగా రైతుల కన్నీరు పారుతుందన్నారు.

నీరు లేక పంట పండక ఇతర గ్రామాలకు వలసలు వెళ్లి బ్రతకా వలసి వస్తుందన్నారు. కబ్జా చేసిన వారికే న్యాయం చేసే వైసీపీ ప్రభుత్వంలో భూ రక్షణ చట్టం అమల్లోకి వస్తే భూములన్నీ కూడా కోల్పోయినట్లే అన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత భూ రక్షణ చట్టాన్ని రద్దు చేస్తామన్నారు. వైసీపీ ప్రభుత్వంలో నష్టపోయింది బడుగు బలహీన వర్గాలే అని నా ఎస్టీలు నా ఎస్సీలు నా బీసీలు నామైనారిటీలు అంటూ దళితులపైనే దాడులు చేస్తున్న అరాచక ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వం అన్నారు. వైసిపి నేతల దాడులతో ఎంతోమంది ఎస్సీలు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని తెలిపారు. 29 మంది దళిత ఎమ్మెల్యేలను బదిలీ చేశారని దేశ చరిత్రలో ఎమ్మెల్యేలను బదిలీ చేయటం ఎక్కడా లేదన్నారు. తన చెల్లికే న్యాయం చేయలేని వాడు రాష్ట్ర ప్రజలకు ఇంకేం న్యాయం చేస్తాడని విలువలు లేని వ్యక్తులు రాజకీయాలకు అనర్హులన్నారు. మూడు రాజధానుల పేరుతో రాష్ట్ర ప్రజలను నట్టేట ముంచారని మూడు రాజధానులు పేరు చెప్పటమే కానీ ఒక్క ఇటుక అయినా పేర్చింది లేదన్నారు. రాబోయే కాలంలో తల్లికి వందనం ద్వారా టీడీపీ, జనసేన ప్రభుత్వం కుటుంబంలోని పాఠశాలకు పంపుతున్న ప్రతి విద్యార్థికి సంవత్సరానికి 15,000 ఇస్తుందన్నారు. దీపం పథకం కింద ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇవ్వనున్నట్లు తెలిపారు. అదేవిధంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, యువతకు 20 లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగులకు ఉద్యోగాలు వచ్చేంత వరకు యువగళం నిధి కింద నెలకు రూ.3 వేలు ఇచ్చే బాధ్యత టీడీపీ తీసుకుంటుందన్నారు. రక్షిత నీటి పథకం ద్వారా శుద్ధి చేసిన కుళాయి నీటిని అందిస్తామని పేదలను సంపన్నులను చేసే బాధ్యత తెలుగుదేశం పార్టీ తీసుకుంటుందన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత అంగన్వాడీ కార్యకర్తల డిమాండ్లను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధిలో ముందుకు వెళుతుందని ప్రతి ఒక్కరూ చంద్రబాబుకు మద్దత్తుగా నిలిచి రాష్ట్రాన్ని కాపాడుకోవాలని కోరారు.

జనసేన పార్టీ ఎన్నికల సెంట్రల్ కమిటీ కన్వీనర్‌గా 'ఆలా'

విశాలాంధ్ర-పర్చూరు: జనసేన పార్టీ ఎన్నికల సెంట్రల్ కమిటీ కన్వీనర్‌గా ఆలా అనిల్‌కుమార్‌ను పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ నియమించటం పట్ల పలువురు పార్టీనాయకులు, కార్యకర్తలు అభినందనలు తెలిపారు. కన్వీనర్‌గా నియామకానికి సహకరించిన జనసేనానికి, నాగేంద్రబాబుకు, నాదెండ్ల మనోహర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు అనిల్‌కుమార్ తెలిపారు. పార్టీ అప్పగించిన బాధ్యతలను అమలు చేస్తానని, పార్టీ అభివృద్ధికి, విజయానికి కృషి చేస్తానని ఆలా అనిల్‌కుమార్ తెలిపారు.

ఉచితంగా కుట్టుమిషన్లు పంపిణీ

విశాలాంధ్ర-కొమరోలు : పట్టణంలో ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి ఆయన కుమారుడు మాగుంట రాఘవరెడ్డి సహాయ సహకారాలతో మాగుంట చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాగుంట చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ ట్రస్ట్ సహాయ సహకారాలతో గతంలో అందించిన విధంగా ఈ సారి కూడా ఉచితంగా కుట్టుమిషన్లను అందించడం జరిగిందని తెలిపారు. ఆదివారం కూడా మరికొందరు శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్లు పంపిణీ చేసినట్లు చెప్పారు. మహిళల అభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్న మాగుంట శ్రీనివాసులు రెడ్డికి మాగుంట రాఘవరెడ్డికి ప్రత్యేక మహిళలు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాగుంట చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కలిసిన సాయి మనోజ్

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని ఆదివారం నెల్లూరులో ఏపీ బ్రాహ్మణ రాష్ట్ర కార్యదర్శి సంగరాజు సాయి మనోజ్ మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సాయి మనోజ్ మాట్లాడుతూ రాష్ట్రంలోని బ్రాహ్మణులు వైసీపీ ప్రభుత్వానికి మద్దతు ఇచ్చి సీఎం జగన్మోహన్ రెడ్డిని తిరిగి ముఖ్యమంత్రిగా చేయాలన్నారు.

ఆదిరెడ్డిని కలిసిన వైసీపీ నాయకులు

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి వైస్సార్‌సీపీ సీనియర్ నాయకులు పార్టీ జిల్లా అధికార ప్రతినిధి రాజాల ఆదిరెడ్డిని ఆదివారం హనుమంతునిపాడు మండలం ముప్పల పాడు పంచాయతీకి చెందిన నాయకులు కలిశారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితి గురించి చర్చించారు. రాజాల ఆదిరెడ్డి మాట్లాడుతూ సమస్యలు ఏమైనా ఉంటే పరిష్కరించుకోని వైసీపీకి అండగా నిలిచి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నిర్ణయించిన అసెంబ్లీ అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్, ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థిని గెలిపించు కుందామన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ గూడూరి బెంజిమెన్,మాజీ వైస్ ఎంపీపీ మూరక వెంకటరెడ్డి,కన్వీనర్ వెంకటేశ్వర రెడ్డి,మాజీ సర్పంచ్ దిరిశం ఆదిరెడ్డి,గుంటక తిరుపతిరెడ్డి, గురుస్వామి, నాగేశ్వరావు,చిన్న బాలయ్య, దానియేలు, వెంకట చెన్నయ్యా, పగులయ్య, నాగేశ్వరావు, కత్తి అశోక్, బాలకృష్ణ, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

బాబోయ్.. శునకాలు

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండల కేంద్రమైన ముండ్లమూరు తోపాటు తమ్ములూరు ఉమామహేశ్వరపురం గ్రామాలలో కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. పగలు, రాత్రి, అనే తేడా లేకుండా రోడ్లపై సంచరిస్తూ రోడ్లపై వెళుతున్న పాదాచారులను, వాహనదారులను వెంబడిస్తూ భయభ్రాంతుల కు గురిచేస్తున్నాయి. గతంలో తమ్ములూరు గ్రామం లో ఇరువురు కుక్క కాటు గురై ప్రైవేట్ వైద్యశాలకు వెళ్లి ఇంజక్షన్ వేయించు కున్నారని గ్రామస్తులు తెలిపారు. రాత్రిపూట ఇతర ప్రాంతాల నుంచి ఆటో లో తీసుకువచ్చి గ్రామ చివరన వదిలి పోతున్నారని గ్రామస్తులు తెలుపు తున్నారు. ప్రజలు ఇంటికి వెళ్లడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముళ్ళ మూరులో వారం రోజులు క్రితం ఇద్దరు రైతులకు చెందిన దొడ్డిలో ఉన్న రెండు దూడలను కుక్కలు కరిచి చంపాయని యజమాను తెలిపారు. అది కారులు స్పందించి అడవి ప్రాంతంలో వదిలివేయాలని ప్రజలు కోరుతున్నారు.

అంబేద్కర్ స్ఫూర్తితో ఓటర్ల దినోత్సవాన్ని జరపాలి

-దళిత నేత నీలం నాగేంద్ర

విశాలాంధ్ర-ఒంగోలు: ఈ నెల 25న జరిగే జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో నిర్వహించాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు డి మాండ్ చేశారు. ఆదివారం ఒంగో లులోని తన కార్యాలయంలో జరిగిన సమావేశంలో నాగేంద్ర మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా, లింగ బేధం లేకుండా, ధనిక - పేద తారతమ్యం లేకుండా వయోజనులైన ప్రతీ ఒక్కరికీ ఓటు హక్కును క ల్పించిన మహోన్నతుడు అంబేద్కర్ అన్నారు. స్వాతంత్రం రాకముందు బ్రిటిష్ పాలనలో జమీందారులు భూ స్వాములు విద్యావంతులైన కేవలం 15 శాతం మంది ప్రజలకే ఓటు హక్కు ఉండేది అన్నారు. రెండు సంవత్సరాలకు పైగా భారతదేశాన్ని పాలించిన బ్రిటీష్ రాణి విక్టోరియా మహారాణి మహిళ అయినందున ఆమెకు బ్రిటన్ లో ఓటు లేదన్నారు. పౌరసత్వపు ప్రాథమిక అంశాలలో ఓటు హక్కు ంగా చరిత్రలో ఎక్కువ భాగం, మహిళలు, జాతిపరమైన మైనారిటీలు , లేని పేద ప్రజలకు ఓ టు హక్కు నిరాకరించారన్నారు. ఇవ న్నీ చూసిన అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా భారతీయులందరికీ ఓటు హక్కు కల్పించాడన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు ఓటు ఇచ్చేందుకు మొదట గాంధీ, నెహ్రూ, పటేల్ ఇష్టపడలేదన్నారు. అంబేద్కర్ పట్టుబట్టి ఈ దేశంలో పుట్టిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు ఉండేలా, రాజ్యాంగాన్ని రాశాడు అన్నారు. అందుకే ఈ దేశంలో ప్రతి ఒక్కరికి ఓటు హక్కు వచ్చిందన్నారు. జనవరి 25న ఓటర్ల దినోత్సవాన్ని ప్రచారం చేసే క్రమంలో అంబేద్కర్ చిత్రప టంతో కాకుండా, సినిమా యాక్టర్ల బొమ్మలతో ప్రచారం చేయటాన్ని నాగేంద్ర తప్పు పట్టారు. అంబేద్కర్ దళితుడు కాబట్టే, ఆయన ఫోటోలతో కాకుండా ప్రియదర్శి వంటి సాధారణ సినిమా నటుల ఫోటోతో ప్రచారం చేస్తున్నారన్నారు. సోఫాలో పడుకొని ఉన్న ప్రియదర్శి ఫోటోను ఎన్నికల సంఘం తన ప్రచారానికి వినియో గించుకోవడం సిగ్గుచేటు అన్నారు. 25న ప్రభుత్వ అధికారులు ప్రజాప్రతి నిధులు అంబేద్కర్ విగ్రహా లకు, చిత్ర పటాలకు దండలు వేసి అనంతరమే కార్యక్రమాన్ని ప్రారంభించాలన్నారు.

ప్రజలందరికీ అందుబాటులో ఉంటా...

మాజీ ఎమ్మెల్యే, టీడీపీ ఇన్‌చార్జి డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటా.. అభివృద్ధి చేసి చూపిస్తానని మాజీ ఎమ్మెల్యే, టీడీపీ ఇన్చార్జ్ డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక అమరావతి బట్టుపల్లి గ్రామం నుంచి 30 కుటుంబాలు వైసీపీ వీడి టీడీపీలో చేరిన నేపథ్యంలో మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఉగ్ర మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం గద్దెనెక్కాక ఆదాయం పెరగలేదు, ఉద్యోగాలు రాక పోగా ప్రజలపై బాదుడే బాదుడు పథకాన్ని తీసుకొచ్చి అన్ని వర్గాలను ఇబ్బందులకు గురి చేసిందని వివరించారు. ఆర్టీసీ ఛార్జీలు పెంచి విద్యుత్ ఛార్జీలు ఏడుసార్లు పెంచి ప్రజలపై భారం పెంచారన్నారు. చెత్తపై పన్ను వేసిన చెత్త సీఎంగా జగన్ చరిత్రలో నిలిచారని వ్యక్తం చేశారు. టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు నాణ్యమైన మద్యం సరఫరా చేస్తే వైసీపీ ప్రభుత్వం వచ్చాక నాసిరకం మద్యం తీసుకువచ్చి ప్రాణాలతో చెలగాటం ఆడిందని తెలిపారు. కనిగిరి నియోజవర్గ అభి వృద్ధికి బాటలు వేసేందుకు గాను ఇచ్చిన 5 గ్యా రెంటీలకు టీడీపీ అధినేత చంద్రబాబు నాయు డు రా...కదలిరా సభ సాక్షిగా హామీ ఇవ్వడం గొప్ప విషయం అన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత అంగన్‌వాడీల డిమాండ్లను పరిష్కరిస్తామన్నారు.

తర్లుపాడులో జయహో బీసీ సభ

విశాలాంధ్ర-తర్లుపాడు : రాష్ట్రవ్యాప్తంగా వెనకబడిన వర్గాలకు ప్రత్యేక గుర్తింపు తెచ్చిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని మార్కాపురం నియోజ కవర్గ టిడిపి ఇన్‌చార్జి మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పేర్కొన్నారు.స్థానిక అంకాలమ్మ ఆలయ ప్రాంగణంలో మండల స్థాయి జయహో బీసీ సభను నిర్వహించడం జరిగింది. ఈ సభకు టీడీపీ బీసీ సీనియర్ నాయకులు కంచర్ల కాశయ్య అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే కందుల నారాయ ణరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీకి బీసీలు వెన్నెముక లాంటి వారన్నారు.టీడీపీ ఆవిర్భవించిన నాటి నుండి నేటి వరకు వెనుకబడిన వర్గాల వారైనా ఎస్సీ ఎస్టీ బీసీల అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేసిన పార్టీ టీడీపీ అన్నారు. బీసీలకు ప్రత్యేక స్థానం కల్పించి అన్ని రంగాల్లో ప్రముఖ స్థానం కల్పించిన పార్టీ అన్నారు. సీఎం జగన్ పాలనలో బీసీలకు పేరు కు పదవులు తప్ప వారికి ఎలాంటి న్యాయం జరగలేదని వారన్నారు. 2019లో పాదయాత్రలో పలు హామీలు ఇచ్చి అన్ని వర్గాల ప్రజలను మోసం చేశాడన్నారు.

రాబోయే ఎన్నికల్లో వైయస్సార్ పార్టీకి చరమగీతం పాడి తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం కలగజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి కన్వీనర్ ఉడుముల చిన్నపరెడ్డి, క్లస్టర్ ఇన్‌చార్జి కుందురు కాశిరెడ్డి, మాజీ ఎంపీపీ, పులి వేముల ఏసుదాసు, బీసీ నాయకులు కనిగిరి బాల వెంకటరమణ, డి మస్తానయ్య, జి నరసింహారావు, నంబుల లక్ష్మయ్య, గ్రామ పార్టీ అధ్యక్షుడు గౌతకట్ల సుబ్బయ్య, కాలంగి శ్రీనివాసులు, ఈర్ల శ్రీనివాసులు, ఈర్ల పెద్ద కాశయ్య, గోసు వెంకటేశ్వర్లు, బాలకోటయ్య, పొదిలి వెంకటేశ్వర్లు టీ కాశయ్య, మూగయా, వెంకటనారాయణ, వనపర్తి నాగేంద్ర,ఎస్ కే ఖాదర్బాషా, బీచ్ నాయకులు పాల్గొన్నారు.

సీతారామ స్వామిదేవస్థానం ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-దర్శి : దర్శి పట్టణంలోని సీతారామ స్వామి. దేవస్థాంలో అయోధ్యలో బాల రాముని ప్రాణ ప్రతిష్ట సందర్భంగా ప్రత్యేక పూజలు అన్నదాన కార్యక్రమం నిర్వహించడ జరుగు తుందని ఆలయ ఈఓ సుబ్బారావు తెలిపారు. ఉదయం 11వరకు స్వామివారు నాగరోత్సవం అనంతరం అన్నదాన కార్యక్రమ జరుగుతుందని భక్తులు పూజ కార్యక్రమంలో పాల్గొని ప్రసాదాలు స్వీకరించాలని అన్నారు.

పౌష్టికాహారంతోనే ఆరోగ్యం సాధ్యం

విశాలాంధ్ర-గుంటూరు : పోషక ఆహారంతోనే మంచి ఆరోగ్యం సాధ్యమని జనరల్ ఫిజీషియన్ డాక్టర్ వెంకటేష్ పులివర్తి పేర్కొన్నారు. స్థానిక అరండల్‌పేటలో ఉన్న అవగాహన సంస్థ కార్యా లయంలో ఆదివారం ఆరోగ్య సభ జరిగింది. ఈ ఆరోగ్య సభకు టీవీ సాయిరాం అధ్యక్షత వ హించారు. ఆరోగ్య సభలో అవగాహన సంస్థ కార్య దర్శి కొండా శివరామిరెడ్డి, హోమియో వైద్య నిపుణు లు డాక్టర్ కోటపాటి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

షర్మిల ప్రమాణ స్వీకారానికి హాజరైన పీసీసీ సభ్యులు పిల్లి

విశాలాంధ్ర-పామూరు : మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కుమార్తె షర్మిలారెడ్డి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరిస్తున్న సందర్భంగా ఆదివారం విజయవాడకు కనిగిరి నియోజకవర్గం నుండి పీసీసీ సభ్యులు పిల్లి వెంకటేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో తరలి వెళ్లారు.

జంకె వెంకటరెడ్డిని కలిసిన దద్దాల

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : ప్రకాశంజిల్లా వైసీపీ అధ్యక్షులు జంకె వెంకటరెడ్డిని వారి నివాసంలో మర్యాదపూర్వ కంగా కనిగిరి వైసీపీ ఇన్చార్జ్ మరియు హను మంతునిపాడు మండల జడ్పీటీసీ, దద్దాల చారిట బుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్. ఈ సందర్భంగా వారిని మర్యాద పూర్వకంగా కలసి శాలువతో ఘనంగా సత్క రించి పుష్పగుచ్ఛం అందచేశారు. స్థానిక నేతలు వైసీపీ అధిష్టానం గుర్తించి అవకాశం ఇవ్వడం శుభ పరిణామం అని పీడీసీసీ బ్యాంక్ చైర్మన్ ప్రసాద్ రెడ్డి అన్నారు. వైయస్సార్ సీపీ జెండా కనిగిరిలో ఎగరడం ఖాయమని అధిక మెజారిటీతో అభ్యర్థి గెలవనున్నారని వెలిగండ్ల జడ్పీటీసీ గుంటక తిరుపతిరెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడిని కలిసిన వారిలో పీడీసీసీ బ్యాంకు చైర్మన్ ప్రసాద్ రెడ్డి,వెలిగండ్ల జడ్పీటీసీ గుంటక తిరుపతిరెడ్డి,కనిగిరి జెడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి,పీసీపల్లి జడ్పీటీసీ ఓకేరెడ్డి, కనిగిరి నియోజకవర్గం దళిత నాయకులు కటికల వెంకటరత్నం,పీసీపల్లి ఎంపీపీ అత్యల జఘన్య, ఎంపీటీసీలు, నారాయ ణస్వామి, నాగే శ్వరరావు,మాజీ ఎంపీటీసీ వీరరెడ్డి బ్రహ్మారెడ్డి, ముద్దపాడు సర్పంచ్ మూలే రాజ శేఖర్ రెడ్డి, వాగుపల్లి సర్పంచ్‌లు అభిమానులు పాల్గొన్నారు.

కుల గణనకు ప్రజలు సహకరించాలి

విశాలాంధ్ర-వెలిగండ్ల : మండలంలోని 21 గ్రామ పంచాయతీలో సచివాలయాల పరిధిలో జరుగుతున్న కుల గణన సర్వేను ఎంపీడీవో తాతపూడి సుకుమార్ ఆదివారం పరిశీలించారు. మండలంలోని రామ గోపాలపురం, రామలింగాపురం, పందువ నాగులవరం, మొగులూరు, ఇమ్మడి చెరువు తదితర గ్రామాల్లో జరుగుతున్న కుల గణన సర్వేను పరిశీలించారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక వర్గాల వారీగా సంక్షేమ పథకాలు ప్రభుత్వం నుండి అందజేయుటకు ఈ సర్వే నిర్వహిస్తున్నామని తెలిపారు. సర్వేను పారదర్శకంగా నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. సర్వేకు ప్రజలందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది వాలంటీర్స్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు సంకల్పయాత్రను వినియోగించుకోండి

విశాలాంధ్ర-వెలిగండ్ల : మండలంలోని ఇమ్మడి చెరువు సచివాలయ పరిధిలోని ఇమ్మడి చెరువు, మోటుపల్లి గ్రామపంచాయతీలో వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమం ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో తాత పూడి సుకుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి మండల స్థాయి వివిధ శాఖల అధికారులు ప్రజలకు వివరించి డిజిటల్ స్క్రీన్ ద్వారా ప్రజలకు చూపించడం జరిగింది. డ్రోన్ ద్వారా పొలాలకు ముందు ఎలా స్ప్రే చేయాలో ప్రజలకు డెమో రూపంలో చూపించడం జరిగింది. అనంతరం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాల క్యాలెండర్స్ ని ఎంపీడీవో మండల స్థాయి అధికారులతో కలిసి ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల స్థాయి వివిధ శాఖల అధికారులు సచివాలయ సిబ్బంది పంచాయతీ సర్పంచులు, తోకల బాలకృష్ణ, గాలి తిరుపతిరెడ్డి, వాలంటీర్స్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

పకడ్బందీగా కులగణన సర్వే

విశాలాంధ్ర-ముండ్లమూరు : ప్రభుత్వం చేపట్టిన కుల గణన ఇంటింటా సర్వేకు సహకరించాలని ఎంపీడీవో బి శంకరరావు అన్నారు. మండలంలోని 21 గ్రామ పంచాయతీలలో సచివాలయ సిబ్బంది, వాలంటీర్లచే ఆదివారం ఇంటింటా సర్వే చేపట్టినట్లు చెప్పారు. కుల గణనకు సంబంధించి ప్రభుత్వం విడుదల చేసిన యాప్ లో 17 అంశాలను నిశితంగా పూర్తి చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్వేయర్ కళ్యాణ్, వాలంటీర్ రూన్సీ పాల్గొన్నారు.

'తాటిపర్తి' రాకతో వైసీపీలో నూతనోత్సాహం

విశాలాంధ్ర-పెద్దారవీడు : మండలం తోకపల్లి పంచాయతీలోని హనుమాన్ జంక్షన్ కుంటలో యర్రగొండపాలెం నియోజకవర్గ నూతన ఇంచార్జ్ తాటిపర్తి చంద్రశేఖర్ ఆత్మీయ సమావేశం,పరిచయ కార్యక్రమాన్ని ఏపీ రాష్ట్ర ఇరిగేషన్ డైరెక్టర్, మాజీ ఎంపీపీ, మాజీ జెడ్పీటీసీ దుగ్గెంపుడి వెంకట రెడ్డి, మరియు ప్రజా ప్రతినిధులు వైఎస్సార్సీపీ నాయకుల ఆధ్వర్యంలో స్థానిక మార్కాపురం రోడ్ లో నిర్వహిం చారు. తొలుత ఆత్మీయ సమావేశానికి విచ్చేసిన తాడిపత్రి చంద్రశేఖర్ను దుశ్శాలువాలతో, ఘన స్వాగతం పలికిన వైయస్సార్సీపి శ్రేణులు అనంతరం బొడిరెడ్డి పల్లి నుండి డప్పు వాయిద్యాలతో, బాణా సంచా పేలుస్తూ ర్యాలీగా బయలుదేరి పూల వర్షం కురిపించిన వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు ర్యాలీగా బయలుదేరి కుంట కి చేరుకొని దివంగత నేత మాజీ ముఖ్యమంత్రివర్యులు డాక్టర్ వైయస్ రాజ శేఖర్రెడ్డి విగ్రహానికి పూలమాలలతో ఘన నివాళులు అర్పించారు. అనంతరం సభా ప్రాంగణానికి భారీ ర్యాలీగా వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తల కేరింతల మధ్య భారీగా బయలుదేరి సభా ప్రాంగణానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాడిపత్రి చంద్రశేఖర్ మాట్లాడుతూ జగనన్న పంపిన సైనికుడిని, కార్యకర్తల కష్టం తెలిసిన వ్యక్తిని మీ మీద అధికారం, పెత్తనం చెలాయించడానికి రాలేదు. మీరు వేసే ఓటు ద్వారా ఆర్థిక స్థితిని పెంచుకోవడానికి రాలేదు. చంద్రశేఖర్ మీ మధ్యలో నుంచి వచ్చిన ఒక సామాన్య వ్యక్తి ఒక సామాన్యుడిని. మీ మధ్య నుంచే ఇక్కడికి వచ్చాను. మీ ద్వారా ఎన్నుకోబడ్డ తర్వాత వైయస్సార్సీపి సమస్యల పరిష్కారానికి యర్రగొండ పాలెం ఆఫీస్ ఒక అడ్డాగా మారిపోతుంది. సమస్య అనేది వస్తే నా సమస్యగా భావించి మీకు తోడుగా ఉండి ఆ సమస్యను పరిష్కరిస్తాను. వైపాలెం నియోజక వర్గంలో వాటర్ సమస్య ఉంది దీని గుర్తించిన వ్యక్తి దివంగత నేత వై.ఎస్ రాజశేఖర్రెడ్డి వెలిగొండ ప్రాజెక్ట్ ఆలోచన పెద్దాయన రాజశేఖర్రెడ్డి అమలు చేస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పాలిరెడ్డి కృష్ణారెడ్డి జడ్పిటిసి చలమారెడ్డి, ఎంపీపీ బెజవాడ పెద్ద గురవయ్య,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఉడుముల శ్రీనివాస రెడ్డి,త్రిపురాంతకం కన్వీనర్ పోలి రెడ్డి, త్రిపురాంతకం మాజీ ఎంపీపీ ఆళ్ల ఆంజనేయ రెడ్డి, సర్పంచి జిల్లెల మల్లీశ్వరి,ఎంపీటీసీ ఉప్పలపాటి భాగ్య రేఖ,మాజీ ఎంపీపీ చిన్న కోటి రెడ్డి,వైస్ ఎంపీపీ గుండా రెడ్డి వెంకటేశ్వర్లురెడ్డి, పోటు కుమారి గంగయ్య, సర్పంచులు, ఎంపీటీసీలు, అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున్న పాల్గొన్నారు.

ఏపీ పీసీసీ అధ్యక్షురాలు షర్మిలను కలసిన కైపు

విశాలాంధ్ర-తాళ్లూరు : ఆంధ్రప్రదేశ్ పిసిసి అధ్యక్షురాలు షర్మిలమ్మను ప్రకాశం జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కైపు వెంకట కృష్ణారెడ్డి ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. కడప జిల్లాలోని విమానాశ్రయం వద్ద కైపు వెంకట కృష్ణారెడ్డి ఏపీపీసీసీ అధ్యక్షురాలు షర్మిలమ్మను కలసి శాలువా కప్పి సన్మానించడంతో పాటు పుష్పగుచ్చం అందించి స్వాగతం పలికారు .అనంతరం కైపు వెంకట కృష్ణారెడ్డి షర్మిలమ్మతో మాట్లాడుతూ దర్శి నియోజక వర్గంలో రాజకీయ పరిస్థితులు, కాంగ్రెస్ పార్టీ పరిస్థితులను గురించి వివరించడంతో పాటు, రైతు సమస్యలు, దొనకొండ పారిశ్రామిక కారిడార్ గురించి వివరించారు. దొనకొండ వద్ద ప్రభుత్వ భూములు ఉన్నప్పటికీ కూడా ఇప్పటి వైసీపీ ప్రభుత్వం, గత తెలుగుదేశం ప్రభుత్వంలో పారిశ్రామిక కారిడార్ ను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చి దానిని మరవడం బాధాకరమైన విషయమని అన్నారు. దొనకొండ వద్ద పారిశ్రామిక కారిడార్ ను ఏర్పాటు చేసినట్లయితే వెనుకబడిన ప్రాంతాలు అభివృద్ధి సాధిస్తాయని ఆయన ఈ సందర్భముగా ఆమె దృష్టికి తెచ్చారు. నేటి క్లిష్ట పరిస్థితుల్లో కాంగ్రెస్ పార్టీకి యువత ప్రాధాన్యత ఎక్కువగా ఉందని యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరి పార్టీని బలోపేతం చేయాలని ఆమె తెలినట్లు తెలిసింది. ఈ కార్యక్రమంలో ఏపీపీసీసీ ప్రధాన కార్యదర్శి షేక్ సైదా, నంద్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నరసింహాయాదవ్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

చలో విజయవాడ జయప్రదం చేయండి

విశాలాంధ్ర-ఒంగోలు : రాష్ట్రంలో మద్యం ఏరులై పారుతున్నదని దీనిని అరికట్టడంలో ప్రభుత్వం విఫలం చెందిందని దీనిని నివారించుటకు ఏపీ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో మద్యంపై యుద్ధం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షురాలు మర్రి విజయ తెలిపారు. ఆదివారం స్థానిక మల్లయ్య లింగం భవన్ నందు మద్యంపై యుద్ధం ఛలో విజయవాడ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విజయ మాట్లాడుతూ మద్యపానం వలన 70 శాతం కుటుంబాలు తీవ్రంగా నష్టపోతున్నాయని చిన్న వయసు లోనే అనేకమంది ప్రాణాలు కోల్పోవడం, అనారోగ్యం పాలవడం జరుగుతుందన్నారు. నేను విన్నాను, నేను ఉన్నాను అంటూ అధికారంలోకి వస్తే మద్యపానం పూర్తిగా రద్దు చేస్తానని ఎన్నికల వాగ్దానం చేసి ఒక్క ఛాన్స్ ఇవ్వండి అని తీరా అధికారంలోకి వచ్చాక రద్దు చేయకపోగా మరింతగా రేట్లు పెంచి ప్రాణాలను హరించే విధంగా చీప్ క్వాలిటీతో మద్యం అమ్మకాలతోనే ఆదాయం పొందుతున్నారని ఆరోపించారు. ఈ నేపథ్యంలోనే ఈ నెల 31వ తేదిన "మద్యంపై యుద్ధం "ఛలో విజయవాడ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు, మద్యం నియంత్రణ కోసం సాగుతున్న పోరులో ప్రజలు, మహిళలు అధికసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కరపత్రం ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి రావులపల్లి లక్ష్మి, సభ్యురాలు లక్ష్మమ్మ పాల్గొన్నారు.

మరో రెండు నెలల్లో అరాచక పాలనకు అంతం

ఉగ్ర నరసింహారెడ్డి

విశాలాంధ్ర-పీసీపల్లి : మరో రెండు నెలల్లో అరాచక పాలనకు అంతం తప్పదని మాజీ ఎమ్మెల్యే కనిగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి అన్నారు. ఆదివారం అమరావతి గ్రౌండ్స్ లో పీసీపల్లి మండలంలోని బట్టుపల్లి గ్రామానికి చెందిన 27 కుటుంబాలు వైసీపీని వీడి టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. వీరికి ఉగ్ర టిడిపి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఉగ్ర మాట్లాడుతూ ఎలాంటి అభివృద్ధి చేయకుండా ప్రజల సొమ్మును అప్పనంగా దోచేస్తున్న వైసీపీ నాయకులకు గుణపాఠం చెప్పటానికి ప్రజలు సిద్ధమయ్యారన్నారు. రానున్న 2024 ఎన్నికల్లో మన అందరం కష్టపడి చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిని కనిగిరి నియో జకవర్గంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చేలా శ్రమించాలన్నారు. పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికి సముచిత స్థానం కల్పించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

కులగణన సర్వేను పగడ్బందీగా చేపట్టాలి

ఎంపీడీవో కే శ్రీనివాసులురెడ్డి

విశాలాంధ్ర-పీసీపల్లి : కులగణన సర్వేను పకడ్బందీగా చేపట్టాలని ఎంపీడీవో కే శ్రీనివాసులురెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని సచివాలయాల పరిధిలో జరుగుతున్న కులగణన సర్వేను పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల స్థితిగతులను తెలుసుకునేందుకు కులగణన చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు వివిధ సామాజిక వర్గాల జనాభాను తెలుసుకునే లక్ష్యంతోనే ఈ సర్వే చేపట్టారని తెలిపారు. వార్డు సచివాలయ ఉద్యోగులు వాలంటీర్ల ద్వారా ఈ సర్వే జరుగుతుందని పేర్కొన్నారు కులగణన సర్వే గురించి ముందుగానే వాలంటీర్ల ద్వారా ఇంటింటి ప్రచారం నిర్వహించి అపోహలు తొలగించాలని సూచించారు. ఈనెల 19 నుంచి 28వ తేదీ వరకు వాలంటీర్లు సచివాలయ సిబ్బంది ఇంటింటికి వెళ్లి సర్వే చేపట్టడం జరుగుతుందన్నారు. 29వ తేదీ నుండి వచ్చేనెల 5వ తేదీ వరకు సచివాలయాలకు వచ్చి సర్వే పూర్తి చేసుకోవచ్చన్నారు.

వేముల వెటర్నరీ అసిస్టెంట్ మృతి

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండలంలోని వేముల గ్రామ సచివాలయంలో వెటర్నరీ అసిస్టెంట్ గా పని చేస్తున్న సింగంశెట్టి రామాంజనేయులు (25) ఆదివారం మృతి చెందాడు. రామాంజనేయులు శనివారం అస్వస్థతకు గురి కావడంతో కుటుంబ సభ్యులు గుంటూరుకు హాస్పటల్కు తరలించారు. చికిత్స పొందుతూ ఆదివారం ఉదయం మృతి చెందాడు. చురుకుగా విధి నిర్వహణలో తమ వంతు బాధ్యతలు నిర్వహిస్తూ రామాంజనేయులు అకాలమృతి పట్ల తోటి ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తోటి ఉద్యోగి మరణ వార్త తెలుసుకున్న సిబ్బంది ఆదివారం స్వగ్రామమైన దర్శి మండలంలోని నడింపల్లి గ్రామానికి చేరుకొని అంత్యక్రియలో పాల్గొన్నారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఎంపీ బాలశౌరికి ఘన స్వాగతం

విశాలాంధ్ర - వేమూరు : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడి జనసేన పార్టీలో చేరబోతున్న బందరు పార్లమెంటు సభ్యులు వల్లభనేని బాలశౌరికి వేమూరు నియోజకవర్గంలో జనసేన పార్టీ,తెలుగుదేశం నాయకులు ఘనస్వాగతం పలికారు.ఆదివారం పార్లమెంటు సభ్యులు వల్లభనేని బాలశౌరి మోపిదేవి ఆలయంలో పూజా కార్యక్రమాల నిమిత్తం ఇటువైపుగా వెళుతుండగా పార్టీ శ్రేణులు ఘనస్వాగతం పలికారు. నియోజకవర్గ పార్టీ సమన్వయకర్త ఊసా రాజేష్ నేతృత్వంలో భారీ గజమాలతో ఆయనకు స్వాగతం పలికారు.జంపని, వేమూరు,కొల్లూరులో పార్టీ శ్రేణులు పూలతో సత్కరించారు.జంపని గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్,బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలకు, వేమూరులో పొట్టి శ్రీరాములు,కొణిజేటి రోశయ్య విగ్రహాలకు పూల మాలలు వేశారు.భారీగా బాణసంచా కాల్చి బాల సౌరికి ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో చావలి గ్రామ సర్పంచ్ విష్ణుమొలకల శ్రీనివాసరావు, వాగోలు రమేష్,దాది సీతారామయ్య,దాసరి శ్రీనివాసరావు, వి.సుధాకర్, సూర్యనారాయణ,గాజుల తిరుమలరావు, వెలివేల ధర్మేంద్ర,రాకేష్,కొల్లూరు మండల పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు త్వరగా పూర్తిచేయాలి

విశాలాంధ్ర - చీరాల : నాణ్యతలో లోపం లేకుండా అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణ మూర్తి అన్నారు.ఆదివారం చీరాల మసీదు సెంటర్లో జరుగుతున్న రోడ్డు, డ్రైనేజీ పనులను ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ త్వరితగతిన రోడ్డు పనులు పూర్తి చేసి ప్రజలకు అసౌకర్యం లేకుండా చూడాలన్నారు.ఇప్పటికే కాస్త ఆలస్యం అయ్యిందని అలసత్వం వహించకుండా త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తాపీ వర్కర్స్ యూనియన్ భవన నిర్మాణానికి శంకుస్థాపన

విశాలాంధ్ర - కర్లపాలెం : తాపీ వర్కర్స్ యూనియన్ భవన నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం యూనియన్ అధ్యక్షులు పిట్టు కాసులరెడ్డి ఆధ్వర్యంలో తాపీ వర్కర్స్‌తో కలిసి ఈ ఆదివారం భూమి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాసులరెడ్డి మాట్లాడుతూ తాపీ వర్కర్స్ అందరి సహకారంతో రాజులపాలెంలో 3 సెంట్లు స్థలం కొనుగోలు చేసి భవన నిర్మాణంకు భూమి పూజలు చేశామన్నారు. తాపీ వర్కర్స్ భవన నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహ కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో షేక్ కరిముల్లా, జలీల్, పిట్ల శ్రీనివాస రెడ్డి (ఎర్ర శ్రీను), అట్ల శ్రీనివాస రెడ్డి(నల్లశ్రీను), శవనం కోటిరెడ్డి, పులుగు స్వామి రెడ్డి, అక్కల శ్రీనివాసరెడ్డి, శంషుద్దీన్, అట్ల శ్రీనివాస రెడ్డి, అక్కల నాగిరెడ్డి, అక్కల శ్రీనివాస రెడ్డి పాల్గొన్నారు.

కమ్యూనిజాన్ని ప్రపంచానికి విస్తరించిన మహనీయుడు లెనిన్

విశాలాంధ్ర - చీరాల : ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం జరిపి కమ్యూనిజాన్ని ప్రపంచ నలుమూలలకు విస్తరించిన మహనీయుడు లెనిన్ అని సీపీఐ సీనియర్ నాయకులు మేడ వెంకట్రావు అన్నారు.ఆదివారం ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ కార్యాలయంలో కామ్రేడ్ లెనిన్,నూతి లక్ష్మయ్య వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి బత్తుల శామ్యూల్, సీపీఐ ఏరియా కార్యదర్శి చిరుమల ప్రకాష్లు మాట్లాడుతూ నిరంతరం ప్రజా సేవలో కొనసాగిన కారంచేడుకు చెందిన నూతి లక్ష్మయ్యను స్మరించుకోవడం ఆనందంగా ఉందన్నారు.ప్రపంచ నలుమూలలకు మార్క్స్ సిద్ధాంతాన్ని తీసుకెళ్లిన ఘనత లెనిన్‌కె దక్కిందన్నారు.ఇరువురు నాయకులు ఒకే తేదీన కాలం చేయడం మహనీయులను స్మరించుకోవడం మన బాధ్యతన్నారు.మహనీయుల స్ఫూర్తితో ప్రజా క్షేత్రంలో ప్రజా సమస్యలపై పోరాడదామన్నారు. ఈ కార్యక్రమంలో వేటపాలెం మండల కార్యదర్శి వెంకటేశ్వరరెడ్డి, చీరాల మండల కార్యదర్శి కె.వీరాంజనేయులు, చీరాల పట్టణకార్యదర్శి యస్. రాజశేఖర్, ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్షుడు అచ్యుతుని బాబురావు పాల్గొన్నారు.

టీడీపీతోనే రాష్ట్ర అభివృద్ధి : ఎమ్మెల్యే గొట్టిపాటి

విశాలాంధ్ర - బల్లికురవ : రాష్ట్రం అభివృద్ధి జరగాలన్న రాష్ట్రంలో నూతన పరిశ్రమలు నెల కొల్పాలన తెలుగుదేశం పార్టీతోనే సాధ్య మని అద్దంకి శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ అన్నారు. ఆదివారం మార్టూరు మండలం జొన్నతాళి క్యాంపు కార్యాల యంలో బల్లికురవ మండలం లోని కొణిదెన గ్రామ బూత్ ఏజెంట్ లు,పేజినేస్తం సభ్యులు ముఖ్య నేతలతో గొట్టిపాటి సమీక్ష సమావేశం నిర్వహించారు. భవిష్యత్తుకు గ్యారెంటీ నమోదు ఈనెల ఆఖరికి పూర్తి చేయాలని,ఓటరు జాబితా పట్ల అప్రమత్తంగా ఉంటూ గ్రామ స్థాయి నేతలంతా రోజుకు ఒక వార్డు చొప్పున ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ మినీ మేనిఫేస్టో కరపత్రాలను అందించి ప్రజలకు వివరించేలా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాలన్నారు. అందరి భవిష్యత్తు కోసం వైసీపీని ఇంటికి సాగనంపి రాష్ట్రానికి తెలుగుదేశం - జనసేన పార్టీల స్వర్ణయుగం తీసుకు వద్దామని గొట్టిపాటి నేతలకు దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా గొట్టిపాటి మాట్లాడుతూ జగన్ రాష్ట్రాన్ని పాలించడంలో పూర్తిగా విఫలమయ్యాడన్నారు. గడిచిన 4 సంవత్సరంల 9 నెలలలో రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడిందని ఏ ఒక్క రంగం అభివృద్ధి జరగలేదని తద్వారా రాష్ట్రం 20 సంవత్సరాలు వెనక్కి వెళ్లిం దన్నారు. నాడు పాదయాత్రలో 2.30లక్షల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ,ఏటా జాబ్ క్యాలెండర్,మెగా డీఎస్సీ నిర్వహణ వంటి హామీలను విస్మరించాడు అన్నారు.

బియ్యం ధరలు అదుపు చేయాలి

- గుదే రాజారావు

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : బియ్యం ధరలు అదుపు చేయాలని అంబేద్కర్ యువజన సంఘం కన్వీనర్ గుదే రాజారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మీడియాతో మాట్లాడుతూ జిల్లాలో కింటాకు రూ. 1000 నుండి రూ.1500 రేట్లు పెరిగాయన్నారు. మార్కెట్లో క్వింటా బియ్యం రూ. 6200 నుండి రూ.7000 దాకా పలు బ్రాండ్ల పేరుతో వ్యాపారులు ప్రజలను నిలువు దోపిడీ చేస్తున్న అధికారులు ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. జీఎస్టీ లేకున్నా ప్రజల దగ్గర బియ్యం వ్యాపారులు అధికంగా డబ్బులు వసూలు చేస్తున్నారు. పౌర సరఫరాల శాఖ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారన్నారు. కొత్త బియ్యం తినలేక పాత బియ్యం కొనలేక సామాన్య ప్రజలు ఇబ్బందులకు గురికావలసిన పరిస్థితి ఏర్పడిందన్నారు. జీఎస్టీ విధానం అమల్లోకి వచ్చాక వ్యవసాయ ఆధారిత ఉత్పత్తులపై పన్నులు పూర్తిగా తొలగించారన్నారు. బియ్యంపై వ్యాట్‌ను ఎత్తివేశారని పన్నులు రద్దు చేసిన ధరలు అనూహ్యంగా పెరగడం ఇక్కడ కొసమెరుపు అన్నారు.

సామాజిక సాధికార యాత్రను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - చీరాల : చీరాలలో జరిగే సామాజిక సాధికార యాత్రను జయప్రదం చేయాలని వైఎస్సార్సీపీ చీరాల నియోజకవర్గ ఇంచార్జి కరణం వెంకటేష్ అన్నారు. ఆదివారం చీరాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సామాజిక సాధికార యాత్ర గురించి విలేఖరుల సమావేశం నిర్వహించారు. కరణం వెంకటేష్ మాట్లాడుతూ చీరాల నియోజకవర్గంలో జరిగే సామాజిక సాధికార యాత్రలో వైఎస్సార్సీపీ పార్టీకి చెందిన అతిరథ మహారధులు పాల్గొంటా రన్నారు. జగనన్న ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధిని సామాజిక వర్గాల వారీగా సాధించిన సాధికారతను ప్రజలందరికీ తెలియపరచేందుకే సామాజిక సాధికార యాత్రను వైఎస్సార్సీపీ శ్రేణులు చేపట్టారన్నారు.ఈ సామాజిక సాధికార యాత్రలో విజయసాయిరెడ్డి, మెరుగ నాగార్జున, బాపట్ల ఎంపీ నందిగం సురేష్, మోపిదేవి వెంకటరమణ వంటి నాయకులు పాల్గొంటారన్నారు. సోమవారం మధ్యాహ్నం మూడు గంటలకు జరిగే సాధికార యాత్రలో నియోజక వర్గంలోని వైఎస్సార్సీపీ నాయకులు అభిమానులు, కార్యకర్తలు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చెయ్యాలని కోరారు.ముందుగా కరణం వెంకటేష్ చేతులమీదుగా వికలాంగులకు ట్రై సైకిల్ పంపిణీ,వుల్లయపాలెం గ్రామానికి చెందిన చప్పిడి శ్రీదేవికి 1,70,000 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు.ఈ కార్యక్రమంలో చీరాల పట్టణ అధ్యక్షుడు కొండ్రు బాబ్జి, మండలాధ్యక్షుడు అంకాల రెడ్డి,కౌన్సిలర్లు మల్లెల లలిత, గోలి స్వాతి,హచ్ రమేష్, దాసరి శారదా వైఎస్సార్సీపీ నాయకులు పాల్గొన్నారు.

నిష్పాక్షిక వార్తలకు నిలువుటద్దం 'విశాలాంధ్ర'

విశాలాంధ్ర - చీరాల రూరల్ : సమాజంలో ఉన్న సమస్యలను పరిష్కరించడానికి సహాయపడే నిష్పాక్షిక వార్తలకు నిలువుటద్దంగా విశాలాంధ్ర పత్రిక నిలుస్తుందని చీరాల నియోజకవర్గ తెదేపా ఇంఛార్జి ఎం.ఎం కొండయ్య అన్నారు. స్థానిక తెదేపా కార్యాలయంలో విశాలాంధ్ర -2024 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. మాట్లాడుతూ సమాజంలోని మంచి చెడులపై పారదర్శకంగా వార్తలు అందిస్తూ నిబద్ధతతో పనిచేస్తూ ప్రజాభిమానం చూరగొన్న విశాలాంధ్ర పత్రికకు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెదేపా యువనాయకులు ఎం.గౌరీ అమర్‌నాథ్,గంజి పురుషోత్తం,శ్రీనివాసరావు,మోహన్,సుధాకర్,పాండు, తెదేపా కార్యకర్తలు,విశాలాంధ్ర విలేఖరులు సూర్య ప్రకాష్,కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

న్యాయ ప్రవర్తన కలిగి నడుచుకోవాలి

విశాలాంధ్ర - పర్చూరు : సండేస్కూల్ విద్యార్థులు బాల్య దశ నుండి దేవుని యందు భయభక్తులతో న్యాయ ప్రవర్తన కలిగి నడుచుకోవాలని నిర్వాహకులు మేకల మేషక బాబు అన్నారు. ఆదివారం పరిశుద్ధ దినం సందర్భంగా చినగంజాం అంబేద్కర్ నగర్లోని పెద్ద చర్చి వద్ద సండే స్కూల్ పిల్లలకు బెంగళూరు పట్టణంలో కాంట్రాక్టు గా పనిచేస్తున్న చినగంజాం అంబేద్కర్ నగర్ కు చెందిన సలగల శ్రీనివాసరావు, గోపి, శ్రీవాణి దంపతులు వారి సొంత నిధులతో సండే స్కూల్ పిల్లలకు బహుమతులు అందజేశారు. వారికి మేషక్ బాబు ధన్యవాదాలు తెలిపారు.

విశ్వ మానవ సంక్షేమ సంఘం ట్యూషన్ సెంటర్ ప్రారంభం

విశాలాంధ్ర - బాపట్ల : విశ్వ మానవ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని 3వ వార్డు రెల్లి కాలనీలో ట్యూషన్ సెంటర్‌ను ప్రారంభించారు. సంఘం వ్యవస్థాపకులు సంఘం ఆధ్వర్యంలో ఇప్పటి వరకు 18 ట్యూషన్ సెంటర్లు ప్రారంభించినట్లు తెలిపారు. కేంద్రాల్లో చదువు ఒకటే కాకుండా మోరల్స్, సివిల్ సెన్స్,ఎథిక్స్, హ్యూమానిటీ, పంచవాలిటీ గురించి చిన్నతనం నుండి విద్యార్థులకు బోధించాలనే ప్రధాన ఉద్దేశం అన్నారు.ప్రతి ఒక్కరూ మహాత్మ గాంధీ,అంబేద్కర్,లాల్ బహదూర్ శాస్త్రి,సర్దార్ వల్లభాయ్ పటేల్,టంగుటూరి ప్రకాశం పంతులు,పొట్టి శ్రీరాములు లాంటి వారి జీవిత చరిత్రలు చదవాలని చెప్పారు. న్యూటన్, ఐన్‌స్టీన్ వంటి శాస్త్ర వేత్తల చరిత్రలు అధ్యాయనం చేయాలన్నారు. ట్యూషన్ సెంటర్ల కోఆర్డినేటర్ పులి నిరంజన్, సోషల్ వర్కర్ సభ్యులు తవ్వ సాయిప్రదీప్, పాస్టర్ బడుగు ప్రభాకర్ రావు, సోషల్ డెమోక్రటిక్ ఫ్రంట్ రాష్ట్ర యువ నాయకులు మాదిగాని తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన ఆడుదాం-ఆంధ్రా క్రికెట్ పోటీలు

- ఫైనల్ మ్యాచ్‌ను తిలకించిన సినీ నిర్మాత కోన వెంకట్

విశాలాంధ్ర - కర్లపాలెం : గత కొన్ని రోజులుగా జరుగుతున్న ఆడుదాం ఆంధ్ర క్రికెట్ పోటీలు ఆదివారం సాయంత్రంతో ముగిశాయి. మండలంలోని నర్రావారిపాలెం క్రికెట్ గ్రౌండ్‌లో ఆఖరి రోజు మొత్తం నాలుగు మ్యాచ్‌లను ఆడించారు. ఫైనల్ మ్యాచ్ సమ్మెటవారిపాలెం, పెదగొల్లపాలెం జట్ల మధ్య హోరాహోరీగా జరగగా పెదగొల్లపాలెం జట్టు ఫైనల్ మ్యాచ్‌లో విజయం సాధించింది. ప్రముఖ సినీ నిర్మాత కోన వెంకట్ ఫైనల్ మ్యాచ్‌లో క్రీడాకారులను పరిచయం చేసుకుని ఆటను తిలకించారు. ఈ సందర్భంగా వెంకట్ మాట్లాడుతూ క్రీడాకారులు, యువత మధ్య స్నేహపూరిత వాతావరణం నెలకొనే విధంగా ప్రభుత్వం ఆడుదాం ఆంధ్ర అనే క్రీడా పోటీలను తీసుకురావటం శుభపరిణామం అన్నారు. మొత్తం 14 సచివాలయాల పరిధిలో క్రీడాకారులు పాల్గొని తమ ఆటను ప్రదర్శించారు. 14 జట్లలో అత్యుత్తమ ప్రతిభ కనపరచిన 15 మంది క్రీడాకారులను మండల జట్టుకు ఎంపిక చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా కార్యదర్శి మందపాటి పరమానందకుమార్, ఉపాధ్యక్షులు పందరబోయిన సుబ్బారావు, మండల కన్వీనర్ ఎల్లావుల ఏడుకొండలు, ఎంపీటీసీ షేక్ ఆసిఫ్ అలీ, నాయకులు పేరాల వెంకటసురేష్, షేక్ తాజ్, మార్పు బెనర్జీ, యారం రాజేష్, యిర్మియా, బాబురావు, పులుగు నాగరాజురెడ్డి తదితరులున్నారు.

వార్డుల్లో మౌలిక వసతులు కల్పించాలి

- దర్శి నగర పంచాయతీ చైర్మన్ పిచ్చయ్య

విశాలాంధ్ర-దర్శి : దర్శి నగర పంచాయితీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య 10,11వార్డుల్లో పర్యటించారు. ఆ ప్రాంత ప్రజలతో మాట్లాడారు. వీధి లైట్లలు, పారిశుద్యం, సిసి రోడ్లు వంటి మౌలికక వసతులు కల్పనకు సమాచారం ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమం లో పలువురు కార్పొరేటస్ సిబ్బంది పాల్గొన్నారు.

గరికపాటి బాధితులకు ఆర్థిక సాయం

విశాలాంధ్ర-దర్శి : దర్శి నియోజకవర్గంలో ఇటీవల ప్రమాదంలో గాయపడిన చికిత్స పొందుతున్న కుటంబాలను ఆదుకుంటామని దర్శి నియోజకవర్గం జనసేన నాయకులు గరికపాటి వెంకట్ తెలిపారు. దర్శి తాళ్ళూరు, ముండ్లమూరుకురిచేడు, దొనకొండ, మండలాలో ప్రమాదం బారిన పడ్డ వారిని పరామర్శించి వారికి ఆర్థిక సహాయం అందజేశారు. రమణారెడ్డి పాలెంలో ప్రమాదవశాత్తు సాంబారులో పడ్డ నూకతోటి సురేష్ కుమారుడు రోహన్ శరీరం కాలిన గాయలతో గుంటూరు హాస్పటల్లో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న దర్శి నియోజకవర్గ జనసేన నాయకులు గరికపాటి వెంకట్ ఆర్థిక సహాయం తమ్ముడు గరికపాటి గోపి ముండ్లమూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కూరపాటి శ్రీను గుంటూరులో హాస్పిటల్‌లో వారి బంధువులకు అందచేశారు. ముండ్లమూరు మండలం పసుపుగల్లు గ్రామానికి చెందిన డి. బ్రహ్మం తండ్రి డి.మీరావలి అనారోగ్యంతో మృతి చెందటం జరిగింది. విషయం తెలుసుకున్న దర్శి నియోజకవర్గ జనసేన నాయకులు గరికపాటి వెంకట్ సోదరుడు గరికపాటి గోపి వారికి రూ. 50000 అందించారు.

నిత్యావసరాలు పంపిణీ

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: స్థానిక అరండల్ పేటలో ఉన్న ప్రముఖ వ్యాపార సంస్థ సింగు గ్రూప్ ఆఫ్ కంపెనీస్ వారు తమ సంస్థ 14వ వార్షికోత్సవం సందర్భంగా సమాజిక సేవ కార్యక్రమాలలో భాగంగా స్థానిక బ్రాడీపేటలోని శ్రీ షిరిడీ సాయి దీనజన సేవ సమితి (అంధ, వికలాంగుల పాఠశాల) వారికి బియ్యము, నిత్యావసర వస్తువులు, కూరగాయలు, స్వీట్స్ అందజేశారు. పాఠశాల యాజమాన్యం, కంపెనీ సిబ్బంది, పాల్గొన్నారు.

అక్రమ మద్యం వ్యాపారస్తుల గుండెల్లో గుబులు

- తెల్లవారుజామున రాత్రి వేళల్లో ముమ్మరంగా తనిఖీలు
- బెల్ట్ షాపుల నిర్వాహకుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్న వైనం
- అక్రమ మద్యం అరికట్టేందుకే దాడులు ఎస్సై సాంబశివయ్య

విశాలాంధ్ర-పొన్నలూరు : అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యాపారస్తుల్లో గుబులు మొదలైంది. పొన్నలూరు మండలంలో బెల్ట్ షాపులే లక్ష్యంగా అక్రమ మద్యం వ్యాపారం కొనసాగిస్తున్న బెల్ట్ షాప్ నిర్వాహకులకు నిద్ర కరువైంది. స్థానిక ఎస్సై సాంబశివయ్య తన సిబ్బందితో ఏ క్షణాన దాడులు నిర్వహిస్తారో తెలియని అయోమయంలో బెల్ట్ షాపుల నిర్వాహకులు బెంబేలెత్తుతున్నారు. వివరాల్లోకి వెళితే పొన్నలూరు మండలంలో ఒక్కో గ్రామంలో అత్యధిక బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నారు. దీంతో మండలం పోలీస్ యంత్రాంగం అప్రమత్తమై తెల్లవారుజామున రాత్రి వేళల్లో ముమ్మరంగా తనిఖీలు నిర్వహిస్తూ బెల్ట్ షాప్ నిర్వాహకుల ఆట కట్టిస్తున్నారు. అయినప్పటికీ అక్రమార్జనే లక్ష్యంగా ఎంచుకున్న కొందరు బెల్ట్ షాప్ నిర్వాహకులు పోలీసుల తనిఖీలు సైతం లెక్కచేయకపోవడంతో బెల్ట్ షాపు నిర్వాహకులపై పోలీసులు ఉక్కు పాదం మోపేందుకు సిద్ధమ య్యారు.

తెల్లవారుజామున రాత్రి వేళల్లో ముమ్మర తనిఖీలు

స్థానిక ఎస్సై సాంబశివయ్య తన సిబ్బందితో మండలంలోని గ్రామాలలో ముమ్మరంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ తనిఖీలలో భాగంగా శనివారం నాడు గ్రామంలో అక్రమ మద్యం విక్రయిస్తున్న ఒకరిని పట్టుకొని వారి వద్ద నుండి 92 క్వార్టర్ సీసాలను ఈ నెలలో చవటపాలెం గ్రామంలో అక్రమ మద్యం విక్రయిస్తున్నాడని అపరిచిత వ్యక్తుల సమాచారం మేరకు సిబ్బందితో దాడులు చేసి 192 క్వార్టర్లు స్వాధీనపరుచుకుని బెల్ట్ షాపుల నిర్వాహకులపై కేసులు నమోదు చేశారు. ఎస్సై ఆకస్మాత్తు తనిఖీలతో బెల్ట్ షాప్ నిర్వాహకులకు కునుకు లేకుండా పోయింది. స్థానిక ఎస్సై తనిఖీలు నిర్వహిస్తుండడం అభినంద నీయమని గ్రామస్తులు మహిళలు తెలియజేస్తు న్నారు. ఏదేమైనప్పటికీ మండలంలో బెల్ట్ షాపులు లేకుండా అక్రమ మద్యం విక్రయం పూర్తిగా నిషేధించే విధంగా పోలీసులు చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు వాపోతున్నారు.

సీఎం జగన్‌ను ఇంటికి పంపాలి

టీడీపీ నేత కందుల పిలుపు

విశాలాంధ్ర-మార్కాపురం : గత ఐదు సంవత్సరాల పరిపాలన కాలంలో రాష్ట్రం అన్ని రంగాల్లో దివాలా తీసిందని తిరిగి రాష్ట్రానికి మంచి రోజులు కావాలంటే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని వచ్చే ఎన్నికల్లో ఇంటికి సాగనంపాలని మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి కందుల నారాయణరెడ్డి పిలుపునిచ్చారు. అంగన్‌వాడీలు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ చేపట్టిన సమ్మె ఆదివారానికి 41వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా దీక్షా శిబిరాన్ని నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి కందుల నారాయణరెడ్డి సందర్శించి వారికి సంఘీభావం తెలిపారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సమాన పనికి సమాన వేతనం అందివ్వాలని సుప్రీంకోర్టు స్పష్టమైన తీర్పు ఇచ్చినప్పటికీ ఆ తీర్పును రాష్ట్ర ప్రభుత్వం పెడచెవిన పెట్టిందని విమర్శించారు. గత 40 రోజులుగా అంగన్‌వాడీలు తమ సమస్యల పరిష్కారం కోసం శాంతియుతంగా ప్రజాస్వామ్య పద్ధతిలో సమ్మె చేస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం అత్యంత దారుణమని విమర్శించారు. జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వానికి ప్రజాసమస్యల పరిష్కారమన్నా, ఉద్యమకారులన్నా, ప్రజాస్వామ్యం అంటే గిట్టదని ఆయన విమర్శించారు. సమస్యల పరిష్కారం కోసం రోడ్డెక్కిన వారిపై అక్రమ కేసులు బనాయించి బెదిరించాలని చూస్తున్నారని విమర్శించారు. అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మెకు తమపార్టీ సంపూర్ణ మద్దతును అందించడంతో పాటు ఉద్యమంలో కూడా పాల్గొంటుందని నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి కందుల నారాయణరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి అందె నాసరయ్య, జిల్లా ఏఐటీయూసీ సెక్రటరీ ఎస్‌కె కాశిం, రాష్ట్ర టీడీపీ, టీఎన్‌టీయూసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ దూదేకుల మస్తానయ్య, జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సత్యనారాయణ, పట్టణ పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ ఎస్‌కె మౌలాలి, కొప్పుల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ఏఐటీఏ క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-గుంటూరు : ఆల్ ఇండియా ఐడియల్ టీచర్స్ అసోషియేషన్ (ఏఐటీఏ) ఉర్దూ ఆంధ్రప్రదేశ్ గుంటూరు జిల్లా వారి 2024 సంవత్సర క్యాలెండర్, గోడ పత్రికను ఉర్దూ పాఠశాలల ఉప తనిఖీ అధికారి ఎండీ ఖాసిం వారి కార్యాలయంలో ఆదివారం ఆవిష్క రించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలల అభివృద్ధిలో ఉపాధ్యాయ సంఘాల పాత్ర కీలకమైనదని అన్నారు. విద్యార్థి సర్వతోముఖాభివృద్ధికి ఉపాధ్యాయుడు దోహదం చేయాలని, ఉపా ధ్యాయ సంఘాలు బోధనలో వినూత్న పద్ధతులపై శిక్షణ ఇచ్చి ఉపాధ్యాయులకు సహాయకారిగా ఉండాలని అన్నారు. ప్రతి ఒక్క ఉపాధ్యా యుడు విద్యార్థి, పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఉపాధ్యాయ సంఘాల తోడ్పాటుతో పాఠశాలల అభివృద్ధికి ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో ఏఐటీఏ గుంటూరు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నజీర్, సాలార్ బేగ్, ఉపాధ్యాయులు జబీవుల్లా, హాఫీజ్ పాల్గొన్నారు.

బీసీలను అణచివేతకు గురిచేస్తున్న వైసీపీ

విశాలాంధ్ర-తాడేపల్లి : రాష్ట్రంలో వైసీపీ అధికారంలోకి వచ్చాక బీసీలకు అన్ని విధాలా తీరని అన్యాయం జరిగిందని టీడీపీ రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి దానబోయిన సుందరరావు యాదవ్ అన్నారు. ఆదివారం తాడేపల్లి స్థానిక టీడీపీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ బీసీ కులాలకు అన్ని రంగాల్లో సమున్నతమైన స్థానం కల్పించిందని తద్వారా బీసీల పార్టీగా గుర్తింపు పొందిందన్నారు. వైసీపీ మాత్రం బీసీలను అణిచివేస్తూ వారిని అన్ని విధాలుగా అణగదొక్కుతోందన్నారు. జగన్ ప్రభుత్వం అక్రమ కేసులు బనాయిస్తూ అన్ని విధాలుగా హింసిస్తోందన్నారు. బీసీ కులాలన్నీ దీనిని గమనిస్తున్నాయని, రానున్న ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నాయన్నారు. బీసీ ప్రగతి టీడీపీతోనే సాధ్యమని అన్నారు. వచ్చే ఎన్ని కల్లో టీడీపీ, జనసేన సంకీర్ణ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని తెలిపారు. మంగళగిరి నియోజకవర్గంలో నారా లోకేష్‌ను అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించు కుంటామని అన్నారు. తెలుగు రైతు నియోజకవర్గ రైతు సంఘ ఉపాధ్యక్షులు బుర్రముక్కు శ్రీనివాసరెడ్డి, టీడీపీ నాయకులు కేళి వెంకటేశ్వరరావు, పాల్గొన్నారు.

26న ఆంధ్ర ఇవాంజిలికల్ లూథరన్ దేవాలయం ప్రతిష్ట

విశాలాంధ్ర - పిట్లలవానిపాలెం : మండలంలోని అల్లూరు నత్తలవారిపాలెం గ్రామంలో నూతనంగా నిర్మించిన ఆంధ్ర ఇవాంజిలికల్ లూథరన్ సంఘం దేవాలయం ప్రతిష్ట మహోత్సవం ఈ నెల 26వ తేదీ శుక్రవారం ఉదయం 10 గంటలకు కనుల పండుగగా ఘనంగా నిర్వహిస్తున్నట్లు దేవాలయం నిర్వాహక పెద్దలు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్ర ఇవాంజిలికల్ లూథరన్ సంఘం దేవాలయం ప్రతిష్టకు కులమతాలకు అతీతంగా పాల్గొని ప్రభువా దీవెనలు ఆయన కృపా కటాక్షాలను పాత్రులు కాగలరని పెద్దలు ప్రత్యేకంగా కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మోస్ట్ రైట్ రెవరెండ్ కే. ఫ్రెడ్రిక్ పరదేశి బాబు, రైట్ రెవరెండ్ కూరకులు రత్న మోహన్, చిన్నం కిషోర్ బాబు, కే. జోసెఫ్ కెరీ, బి. శారదా దేవి, డేటా. అశోక్ కుమార్, జి. జ్ఞానరాజు, దాసరి రవీంద్ర వర్మ, అలాగే విశిష్ట అతిథులుగా ఎమ్మెల్యే కోన రఘుపతి, ఎంపీ నందిగం సురేష్, మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్, నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జీ వేగేశన నరేంద్ర వర్మ హాజరవుతున్నట్లు వారు తెలిపారు. కావున ప్రతి ఒక్కరూ ఈ దేవాలయం ప్రతిష్ట మహోత్సవం కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని గ్రామ సర్పంచ్ ఉప్పు చెంచలక్ష్మి, మాజీ సర్పంచ్ బడుగు ప్రకాష్, రెవరెండ్ ఎస్ కిరణ్ కుమార్ సంఘ కాపరి, గ్రామ సంఘ పెద్దలు తెలియజేశారు.

సోషలిస్టు దీపాన్ని అందించిన ఘనత లెనిన్

- అద్దంకి నాగేశ్వరరావు

విశాలాంధ్ర - బాపట్ల : ప్రపంచానికి సోషలిస్టు దీపాన్ని అందించిన ఘనత కామ్రేడ్ లెనిన్‌కే దక్కుతుందని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు అద్దంకి నాగేశ్వరరావు తెలిపారు. సంతమాగులూరు మండలంలో కామ్రేడ్ లెనిన్ 100వ వర్ధంతిని ఏల్చూరు గ్రామంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా లెనిన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మండల సహాయ కార్యదర్శి షేక్ ఖాదర్ బాషా మాట్లాడుతూ అసమానతలు లేని ఆకలి చావులు లేని ప్రతి వ్యక్తికి తన శక్తి కొద్దీ పని చేసేటువంటి సోషలిస్టు వ్యవస్థని స్థాపించిన వ్యక్తి కామ్రేడ్ లెనిన్ మాత్రమే అన్నారు. లెనిన్ చూపించిన బాటలో అనేక దేశాలు సోషలిస్టు వ్యవస్థలు, ప్రజాస్వామ్య వ్యవస్థలు ఏర్పాటు చేసుకొని పరిపాలన చేస్తున్నాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మేకల రమణయ్య, చీదర్ల కొండయ్య, పెద్దిరాజు, యేసు, మరియమ్మ, మొగిలి వెంకటేశ్వర్లు ,మస్తానమ్మ, శిరీష రామాంజమ్మ, మరియమ్మ, రాఘవులు, మస్తానమ్మ తదితరులు పాల్గొన్నారు.

జనసేన అధికార ప్రతినిధిగా ఇమ్మడిశెట్టి

విశాలాంధ్ర - బాపట్ల : జనసేన పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధిగా ఇమ్మడిశెట్టి మురళీకృష్ణని ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు గాదె వెంకటేశ్వర్లు నియమిస్తూ ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో నియోజవర్గ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ ఇమ్మడిశెట్టి మురళీకృష్ణ శుభాకాంక్షలు తెలిపి భవిష్యత్తులో మరింత ఉన్నతమైన స్థానానికి వెళ్లాలని, జనసేన పార్టీ అభివృద్ధికి తన వంతు కృషి చేయాలని ప్రభుత్వం చేసే ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించాలని కోరారు. అనంతరం మురళీకృష్ణ మాట్లాడుతూ నాపై నమ్మకంతో అవకాశం కల్పించిన గాదె వెంకటేశ్వర్లుకు, నామన వెంకట శివ నారాయణకు,ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యదర్శి గుంటుపల్లి తులసి కుమార్‌కు ధన్యవాదాలు తెలిపుతున్నట్లు తెలిపారు. జనసేనాని పవన్ కళ్యాణ్, పిసిసి చైర్మన్ నాదెండ్ల మనోహర్ ఆశయాల మేరకు జనసేన పార్టీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలియజేశారు.అనంతరం పలువురు సన్మానించారు.

కొనసాగుతున్న అంగన్‌వాడీ దీక్షలు

విశాలాంధ్ర-తాడికొండ : తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తాడికొండ పోలీస్ స్టేషన్ సమీపంలో అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు చేస్తున్న నిరాహార దీక్ష ఆదివారానికి 41వ రోజుకు చేరింది. తమ వేతనాలను పెంచాలని డిమాండ్ చేశారు. కాలయాపన చేయకుండా ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. పలు రూపాలలో ఆందోళనలు కొనసాగించిన ప్రభుత్వం స్పందించటం లేదని మండిపడ్డారు. ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. సీఐటీయూ నాయకులు యడ్లపల్లి గాంధీ రామ్మోహన్‌రావు, చింతల భాస్కరరావు పాల్గొన్నారు.

గురుభక్తిని చాటిన పూర్వ విద్యార్థులు

విశాలాంధ్ర-గుంటూరు : స్థానిక శ్రీ పాటిబండ్ల సీతారామయ్య ఉన్నత పాఠశాలలో 1969-74 సంవత్సరంలో ఆరవ తరగతి నుంచి పదవ తరగతి వరకు విద్య అభ్యసించిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఎస్వీఎన్ కాలనీ వెంకటేష్ గ్రాండ్ సమావేశ మందిరంలో సందడి చేశారు. 50 సంవత్సరాలు క్రితం తాము చదువుకున్న రోజులను గుర్తుచేసుకొని జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. గురుదేవులు రామ మోహన్ రావు, ఇందిరా దేవి దంపతులు, గింజుపల్లి వరప్రసాదరావు, మందడపు పున్నయ్యలను పూలమాలలు, నూతన వస్త్రాలతో జ్ఞాపికలతో గురు పాద పూజలు ఘనంగా నిర్వహించారు. వెంకటేశ్వరరావు, థామస్ చౌదరి, పాల్గొన్నారు.

అక్రమ మద్యంపై జిల్లా పోలీసులు ఉక్కుపాదం

- 70 మంది పోలీసులతో కార్డెన్ సెర్చ్
- మద్యం, ద్విచక్రవాహనాలు స్వాధీనం
- ఎస్పీ వకుల్ జిందాల్

విశాలాంధ్ర - బాపట్ల : జిల్లాలో అక్రమ మద్యంపై ఉక్కుపాదం జిల్లా ఎస్పీ వకుల్‌జిందాల్ ఉక్కుపాదం మోపుతున్నారు. ఇటీవల కాలంలో ముమ్మరంగా దాడులు నిర్వహిస్తూ అక్రమ మద్యం వ్యాపారుల వెన్నులో వణుకు పుట్టిస్తున్నారు. ఈ నేపథ్యం లో చీరాల నియోజకవర్గంలో 70 మంది పోలీసులతో చేపట్టిన కార్డెన్ అండ్ సెర్చ్‌లో 184 మద్యం సీసాలు , 10 ద్విచక్రవాహనాలు పోలీసులు స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు. చీరాల సబ్ డివిజన్ పరిధిలోని పోలీసు అధికారులు, సిబ్బంది, సెబ్ అధికారులు సంయుక్తంగా చీరాల 1 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని దండు బాటలో ఆదివారం వేకువ జామున పోలీసుల కార్డెన్ అండ్ సెర్చ్ నిర్వహించారు. చీరాల 1 టౌన్ ఇన్‌స్పెక్టర్ పి. శేషగిరిరావు సారథ్యం లో చీరాల 1 టౌన్ ఎస్సైలు అరుణ జ్యోతి, సల్మాన్ రాజు, భాస్కరరావు, చీరాల రూరల్, కారంచేడు ఎస్సైలు జనార్ధన్, శ్రీనివాసరావు, చీరాల సెబ్ ఎస్సై వెన్నెల, 60 మంది పోలీస్ సిబ్బందితో చీరాల 1 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని దండుబాటలో కార్డెన్ అండ్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్‌జిందాల్ మాట్లాడుతూ జిల్లాలో అక్రమ మద్యం, ఇతర అసాంఘిక కార్యకలాపాలను కట్టడి చేసే ప్రధాన లక్ష్యంతో చీరాల 1 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో కార్డెన్ అండ్ సెర్చ్ నిర్వహించడం జరిగిందన్నారు. రాబో యే సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని అక్రమ మద్య విక్రయా లపై, నిల్వలపై ఉక్కు పాదం మోపా మన్నారు. జిల్లాలోని అనుమానిత ప్రాంతాలలో కార్డెన్ అండ్ సెర్చ్‌లు నిర్వహిస్తున్నామన్నారు. ఎవరైనా మద్యాన్ని అక్రమంగా విక్రయించిన, నిల్వ చేసినా, రవాణా చేసినా వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసు కుంటామని హెచ్చరించారు. ఏదైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు సంబంధించిన సమాచారం తెలిసిన యెడల వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓకి తెలియపర చాలని డయల్ 100, 112 నెంబర్లకు, ఎస్పీ బాపట్ల హెల్ప్ లైన్ నెంబర్ 8333813228 కు కాల్ చేసి సమాచారం అందించాలన్నారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడ తాయని జిల్లా ఎస్పీ తెలిపారు.

ప్రజల సంక్షేమమే ధ్యేయం : ఎమ్మెల్యే కోన

విశాలాంధ్ర - బాపట్ల రూరల్ : ప్రజల సంక్షేమమే ధ్యేయంగా తన రాజకీయ జీవితంలో ముందుకు సాగుతున్నానని ఎమ్మెల్యే కోన రఘుపతి తెలిపారు. మండలంలోని మూలపాలెం గ్రామంలో ఆదివారం ఎమ్మెల్యే కోన రఘుపతి కోన చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో గ్రామంలోని ఫించన్‌దారులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోన మట్లాడుతూ 25 ఏళ్ళుగా మీ ఇంటికి వస్తున్న నన్ను ఆదరించి అక్కున చేర్చుకున్నందుకు కృతజ్ఞతగా ఉంటున్నానని మీ ఆశీస్సులతో బాపట్ల జిల్లాగా సాధించుకుని మెడికల్ కళాశాల తెచ్చుకోవటం ఆనందంగా ఉందన్నారు. రాబోవు కాలంలో బాపట్లను ఆదర్శ నియోజకవర్గంగా జిల్లా కేంద్రంగా తీర్చిదిద్దనున్నట్లు కోన తెలిపారు. రాబోవు ఎన్నికల్లో వైసీపీని ఆదరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొలిమేర అనీల్, ఎంపీపీ చినపోతుల హరిబాబు, మండల కన్వీనర్ కోకి రాఘవరెడ్డి, నాయకులు వడిముక్కల డేవిడ్, గవిని కృష్ణమూర్తి తదితరులున్నారు.

కోన రఘుపతికి బాటలో నడుస్తా

- సినీ నిర్మాత కోన వెంకట్

విశాలాంధ్ర - కర్లపాలెం : కుటుంబ సేవ కంటే ప్రజా సేవ చేయటమే ఎమ్మెల్యే కోన రఘుపతికి ఇష్టమని సినీ కోన వెంకట్ తెలిపారు. మండలంలోని నర్రావారిపాలెం పంచాయతీలో ఆదివారం రాత్రి కోన చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వ ర్యంలో నిర్వహిస్తున్న దుప్పట్లు పంపిణీ కార్యక్ర మంలో కోన వెంకట్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశాబ్దాలుగా ప్రజలకు అనేక విధాలుగా కోన రఘుపతి సేవ చేస్తున్నారని తెలిపారు. కోన అడుగు జాడల్లో నడుస్తానని న్నా రు. పెదపులుగువారిపాలెంలో ఉన్న తాగునీటి ఆర్.ఓ.ప్లాంట్ పునరు ద్దరణ కోసం రూ. 5 లక్షలు సాయం అందించ నున్నట్లు వెంకట్ తెలిపారు. అనంతరం పింఛన్‌దారులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఎంపీపీ వనజ, సర్పంచ్ అక్కల శ్రీని వాసరెడ్డి, కన్వీనర్ ఏడుకొండలు తదితరులున్నారు.

నేటితో ముగియనున్న బార్ అసోసియేషన్ రిలే నిరాహార దీక్షలు

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : రాష్ట్ర ప్రభుత్వం హడావిడిగా ప్రవేశపెట్టిన భూమి హక్కుల యాజమాన్య చట్టం జీ.ఓ. నెం. 512ను రద్దు చేయాలని కోరుతూ బాపట్ల బార్ అసోషియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు సోమవారంతో ముగియనున్నట్లు అధ్యక్షులు భీమా లీలాకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవరి 10వ తేదీ నుండి చేపట్టిన రిలే నిరాహారదీక్షలు చేపట్టినట్లు తెలిపారు. ఆదివారం జరిగిన రిలే నిరాహారదీక్షలో జిల్లా బార్ ఫెడరేషన్ పిలుపు మేరకు జనవరి 10వ తేదీ నుండి బాపట్లలోని న్యాయవాదులు రిలే నిరాహారదీక్షలు చేశామని, భూమి హక్కుల యాజమాన్య చట్టం జీ.ఓ. నెం. 512ను రద్దు చేయాలని ప్రభుత్వంపై మరింత ఒత్తిడి తెచ్చేందుకు భూమి హక్కుల యాజమాన్య చట్టంతో ఇబ్బందులపై సామాన్య ప్రజలకు మరింత అవగాహన పెంపొందించేందుకు మా పోరాటాన్ని గ్రామస్థాయిలలో ఈ నెల 23 నుండి చేపట్టనున్నామని తెలిపారు. 12వ రోజు ఆదివారం జరిగిన రిలే నిరాహారదీక్షలో న్యాయ వాదులు ఊట్ల రామారావు, ఆకిన వెంకట ప్రతాప్, ఎనుముల భాస్కర్ గౌడ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు, నందనవనం ప్రసాద్, బండి రామ్మూర్తి, దుద్దుకూరి శ్రీరామమూర్తి, కొసన వీరశేఖర్, అనపర్తి నాగేశ్వ రరావు, డి. ఫిలిప్, చొప్పకట్ల ఆంజ నేయులు, తోట రామాంజనేయులు, సి. రవికుమార్, చల్లపల్లి రాజు, మన్సూర్, మహిళా న్యాయ వాదులు, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

రామయంత్రం రూపశిల్పి చిదంబర శాస్త్రి

విశాలాంధ్ర - చీరాల రూరల్ : నేడు అయోధ్యలో జరిగే బాల రాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ మహోత్సవంలో ఉపయోగించే రామ యంత్రాన్ని చీరాల నివాసి విశ్రాంత అధ్యాపకులు అన్నదానం చిదంబర శాస్త్రి రూపొందించారు. ఈ యంత్రాన్ని విగ్రహ ప్రతిష్ఠ జరిగే ప్రదేశంలో అమర్చడానికి అయోధ్య ట్రస్ట్ కు అప్పగించారు. ఐదు వందల సంవత్సరాల పోరాటం తరువాత అయోధ్యలో రామాలయ నిర్మాణం జరగడం, అందులో చీరాల వారి భాగస్వామ్యం ఉండడంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

24 గంటల్లో మిస్సింగ్ కేసు ఛేదన



విశాలాంధ్ర - బాపట్ల : చీరాల మండలం బోయినవారిపాలెంకు చెందిన పదో తరగతి విద్యార్థి బోయిన మణికంఠ మిస్సింగ్ కేసును ఈపూరుపాలెం ఎస్సై జనార్దన్ 24 గంటల్లో ఛేదించి ప్రజలచేత శభాష్ అనిపించుకున్నారు. వివరాల్లో కెళితే ఈనెల 15న మణికంఠ ఇంటి నుండి వెళ్లిపోగా శుక్రవారం రాత్రి కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన ఎస్సై జనార్ధన్ అనేక విధాలుగా గాలింపు చర్యలు చేపట్టి సాంకేతికతను జోడించి బాలుడు యాజలి వద్ద ఉన్నట్లు గుర్తించి తీసుకువచ్చి కుటుంబ సభ్యులకు అప్పగించారు. దీంతో తల్లిదండ్రులు, కుటుంబీకులు జనార్దనకు కృతజ్ఞతలు తెలిపారు.

ముగిసిన టీ20 క్రికెట్ పోటీలు

విశాలాంధ్ర-పర్చూరు: పర్చూరు నియోజకవర్గ సమన్వయకర్త ఆమంచి కృష్ణమోహన్ యూత్ ఆధ్వర్యంలో ఏకేఎం మెగా సౌత్ ఇండియా స్థాయి ఇన్విటేషన్ టీ20 క్రికెట్ పోటీలు ఆదివారం స్థానిక రిగ్వేధ క్రికెట్ ఎరీనా ప్రాంగణంలో ముగిశాయి. ప్రధమ బహుమతి బళ్ళారి జట్టుకు రూ.3 లక్షల నగదును, జ్ఞాపికను ఆమంచి కృష్ణమోహన్ అందించారు. ద్వితీయ బహుమతిని శ్రీకాకుళం, తృతీయ బహుమతిని మార్టూరు జట్టులు గెలుపొందాయి. వారికి రూ.2 లక్షలు, రూ.లక్షను అందించారు. ప్రతిభ చూపిన క్రీడాకారులకు ప్రోత్సాహకా బహుమతులను అందించారు. పోటీలను తిలకించటానికి అధికంగా అభిమానులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

దీప్తిని ఆశీర్వదించిన ఉగ్ర

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి పట్టణానికి చెందిన తెదేపా నాయకులు కొట్టే ప్రసాద్ కుమార్తె కొట్టే దీప్తి ఓణీల ఫంక్షన్లో మాజీ ఎమ్మెల్యే, టీడీపీ ఇన్‌చార్జి ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదివారం పాల్గొని ఆశీర్వదించారు. తెదేపా నాయకులు రాష్ట్ర రైతు సంఘం నాయకులు రాచమల్ల శ్రీనివాస్‌రెడ్డి, కనిగిరి పట్టణ తెదేపా అధ్యక్షుడు తమ్మినేని శ్రీనివాస్ రెడ్డి, ఒంగోలు పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి తమినేని వెంకట రెడ్డి, కోట సురేష్ బాబు కొలిపర్తి మారుతి,కొల్లూరి శ్రీనివాసులు, సత్యం, బాబు, తెలుగుదేశం పార్టీ మహిళా నాయకులు కాటం అరుణ, పార్వతి, కోటా సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కాశింకు పోలీసులు నోటీసులు

విశాలాంధ్ర-మార్కాపురం : తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన సమ్మె ఆదివారానికి 41 రోజులకు చేరుకుంది. అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడంతో అంగన్వాడీలు విజయవాడ నగరంలో ఆందోళన కార్యక్రమానికి పిలుపు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రభుత్వం నుంచి అనుమతి లేనందున విజయవాడ సభకు వెళ్లేందుకు అనుమతిని నిరాకరిస్తూ పట్టణ పోలీసులు ఆదివారం జిల్లా ఏఐటీయూసీ కార్యదర్శి ఎస్‌కె కాశింకు నోటీసులు అందజేశారు.

షర్మిల ప్రమాణ స్వీకరానికి తరలిన కాంగ్రెస్ నాయకులు

విశాలాంధ్ర-దర్శి : దర్శి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు దర్శి నియోజకవర్గం ఇన్‌చార్జి పుట్లూరి కొండారెడ్డి ఆధ్వర్యంలోలో ఆదివారం రాష్ట్ర పీసీసీ అధ్యక్షురాలుగా వైఎస్ షర్మిలరెడ్డి ప్రమాణస్వీకారానికి భారీగా తరలివెళ్లారు. వైఎస్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమం మండల అధ్యక్షులు సమన్వయకర్తలు కర్ర పుల్లారెడ్డి కొప్పుల సాయి కృష్ణ పౌలు చిన్న కోటయ్య నరసింహారావు వెంకటేశ్వర రెడ్డి వల్లపు శంకర్ లోకి రెడ్డి వెంకటేశ్వరరెడ్డి మరియు నాయకులు తరలివెళ్లారు. ఈ సందర్భంగా కొండారెడ్డి మాట్లాడుతూ రాబోయే రోజుల్లో రాష్ట్ర అధ్యక్షులు వైఎస్ షర్మిల రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం అవుతుందని అధికార పార్టీ, ప్రతిపక్ష పార్టీ ప్రజలకు చేసింది ఏమీ లేదని కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రాష్ట్రాన్ని ప్రత్యేక హెూదా వస్తుందన్నారు. రాబోయే ఎన్నికల్లో దరిశి నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేస్తామని రాజశేఖర్‌రెడ్డి మాట ఇస్తూ ఆయన ఆశయాల కోసం ఎంతవరకైనా పోరాటం చేస్తామని అయన అన్నారు.

ప్రధమ సోషలిస్టు రాజ్య స్థాపకుడు లెనిన్

- పేదల సమస్యల కోసం నిరంతరం పోరాడిన చెంచయ్య

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : ప్రధమ సోషలిస్టు రాజ్య స్థాపకుడు లెనిన్ అని, పేద ప్రజల సమస్యల కోసం నిరంతరం పోరాడిన వ్యక్తి రావులపల్లి చెంచయ్య అని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి దేవండ్ల శ్రీనివాస్ అన్నారు. ఆదివారం యర్రగొండపాలెంలోని సీపీఐ కార్యాలయంలో రష్యా ఉద్యమ నేత లెనిన్ 100వ వర్ధంతి, రావులపల్లి చెంచయ్య 17 వర్ధంతి సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్గ రహిత, దోపిడి రహిత సమాజం కోసం లెనిన్ చేసిన ప్రయత్నాలతో ఆయన అధికారంలో కొనసాగిన ఏడేళ్ల కాలంలోనే భూమి, భుక్తి, శాంతి కావలసిన ఏర్పాట్లు జరిగాయన్నారు. చెంచయ్య ఆశయ సాధన కోసం మనందరం కృషి చేయాలన్నారు. ఉన్న ఉద్యోగం వదిలి పేద ప్రజల సమస్యల కోసం ఎమ్మెల్యేగా పోటీ చేశారన్నారు. ప్రకాశం జిల్లా ఏర్పడిన తర్వాత ఏఐటీయూసీ జిల్లా నాయకులుగా పని చేసి పేద ప్రజల కోసం నిరంతరం పోరాటం చేశారన్నారు. సీపీఐ సీనియర్ నాయకులు టీసీహెచ్ చెన్నయ్య మాట్లాడుతూ అయ్యగానిపల్లె భూ పోరాటాల్లో కీలక పాత్ర పోషించారన్నారు. పూలసుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు సాధన కోసం నిరంతరం పోరాటం చేశారన్నారు. లెనిన్, చెంచయ్య ఆశయ సాధన కోసం కృషి చేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కెవి కృష్ణ గౌడ్, త్రిపురాంతకం మండల కార్యదర్శి బాణాల రామయ్య, దోర్నాల మండల కార్యదర్శి విశ్వరూపాచారి, సీపీఐ నాయకులు మొగిలి వెంకటేశ్వర్లు, నక్కా తిరుపతయ్య, ఆవుల యోగయ్య, సాంబ శివయ్య, సీపీఐ నాయకులు పాల్గొన్నారు.

మునిసిపాలిటీ వైసీపీ కన్వీనర్ పదవికి రాజీనామా

- సాని కొమ్ము రంగనాయకులు రెడ్డి

విశాలాంధ్ర-కనిగిరి : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి శాసనసభ్యులు బుర్రా మధుసూదన్ యాదవ్‌కు కనిగిరి వైసిపి ఇన్‌చార్జి బాధ్యతలు ఇవ్వని కారణంగా మున్సిపాలిటీ వైసిపి కన్వీనర్ పదవికి రాజీనామా చేస్తున్నట్లు సానికొమ్ము రంగనాయకులరెడ్డి ఆదివారం తెలిపారు. రాజీనామాను ఆమోదించాలని వైసిపి అధిష్టానాన్ని కోరారు. ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ కనిగిరి నియోజకవర్గంలోని 135 పంచాయతీలలో ఇప్పటివరకు వంద సచివాలయాలలో గడప గడప తిరుగుతూ నిత్యం ప్రజలందరినీ కలుపుకుంటూ వైసీపీ ప్రభుత్వ పాలన గురించి వివరించడం జరిగింది. బుర్ర మధుసూదన్ యాదవ్ గడపగడపకు తిరిగినట్లు ప్రకాశం జిల్లాలో ఏ నాయకుడు కూడా గడప గడపకు తిరగలేదని తెలిపారు. వైసిపి అధిష్టానం ఇన్‌చార్జి మార్పుపై పూర్తిస్థాయిలో విచారించి బుర్రాకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ సీటు ఇవ్వాలని కోరారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో బుర్రా మధుసూదన్ యాదవ్ అత్యధిక మెజార్టీతో గెలుస్తారన్నారు. కనిగిరి నియోజకవర్గంలో పూర్తిస్థాయిలో విచారణ చేసి బుర్రా అన్నకు అసెంబ్లీ సీటు ఇవ్వాలని విన్నవించుకుంటున్నామన్నారు.

ఫీల్డ్ అసిస్టెంట్ యూనియన్ ఐక్యత చాటాలి

విశాలాంధ్ర-పొన్నలూరు : జిల్లాలో ఫీల్డ్ అసిస్టెంట్ యూనియన్ ఐక్యత చాటాలని యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు తన్నీరు సత్యనారాయణ అన్నారు. ఒంగోలులోని కాపు కళ్యాణ మండపంలో ఆదివారం జరిగిన ప్రకాశం జిల్లా ఫీల్డ్ అసిస్టెంట్ యూనియన్ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ గత 17 సంవత్సరాలుగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ఫీల్డ్ అసిస్టెంట్లుగా సేవలందిస్తున్నప్పటికీ ఆశించిన స్థాయిలో జీతాలు పెరగలేదని అన్నారు. గత కొద్ది సంవత్సరాలుగా జీతాలు పెంచాలని, మండల స్థాయిలో బదిలీ సౌకర్యం కల్పించాలని, ఫీల్డ్ అసిస్టెంట్ లందరినీ ఎఫ్టిఈలుగా గుర్తించాలని, అర్హత ఉన్న వారికి పదోన్నతులు కల్పించాలని, మునిసిపాలిటీలలో కలిసిన పంచాయతీ ఫీల్డ్ అసిస్టెంట్లకు ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించాలని తదితర డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళున్నామన్నారు. సమస్యల పరిష్కారం కోసం జిల్లాలోని ఫీల్డ్ అసిస్టెంట్ లందరూ ఐక్యంగా ఉండి పోరాటం చేసేందుకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. బేస్తవారిపేట మండలం సలకలవీడు పంచాయతీ ఫీల్డ్ అసిస్టెంట్ చింతం కోటయ్య యాదవ్ తెలుగు సాహిత్యంలో చేసిన కృషికి గాను నార్త్ ఢిల్లీ కల్చరల్ అసోసియేషన్ వారు ఇటీవల హైదరాబాదులో జరిగిన ఒక కార్యక్రమంలో జాతీయ స్థాయి అవార్డుకు ఎంపిక చేసి ప్రశంసాపత్రం అందించారు. అందుకు గాను కోటయ్య యాదవ్‌ను ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు సత్యనారాయణ చేతుల మీదుగా ఘనంగా ఈ కార్యక్రమంలో సన్మానించడం జరిగింది. యూనియన్ జిల్లా అధ్యక్షుడు కొప్పోలు రామకృష్ణ, ఉపాధ్యక్షుడు ఎక్కంటి అక్కిరెడ్డి, ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి పుల్లయ్య, కార్యదర్శులు అంబవరపు కృష్ణారెడ్డి, వెంకట్రావు, పొన్నగంటి మహేంద్ర, కలిగిరి, శ్రీరా మాంజనేయులు, సుబ్బారావు, గురవా రావు, రమణయ్య, అంబటి వెంకట కృష్ణయ్య పాల్గొన్నారు.

బహుజన ఉద్యోగుల క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-దర్శి : దర్శి ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో దర్శి నియోజకవర్గం బహుజన ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో 2024 నూతన సంవత్సరం క్యాలెండర్‌ని ఆ సంఘం సీనియర్ నాయకులు ముండ్లమూరు మండలం పంచాయతీరాజ్ ఏఈ మొగిలి వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి బహుజన రచయిత అట్లూరి రామారావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న సీనియర్ తెలుగు ఉపాధ్యాయుడు రచయిత గుర్రం మల్లికార్జున్ మాట్లాడుతూ బహుజనులందరూ ఏకతటిపై నడిచి వారి విద్యా వ్యవస్థను ముందుకు తీసుకు వెళ్ళేందుకు కృషి చేయాలని అన్నారు. దర్శి మండల ఈటీఎఫ్ నాయకులు మీనిగా శ్రీనివాసరావు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ను సేవలను ఆయన విగ్రహాలలోకాకుండా అంబేద్కర్ రచించిన పుస్తకాలలో చూడాలి అన్నారు.

తొలుత అంబేద్కర్ విగ్రహానికి బహుజన సమైక్య నాయకులు పూలదండలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బహుజన ఉద్యోగనాయకులు ఇట్లా వెంకటేశ్వర్లు, సిహెచ్ ఆంజనేయులు సిహెచ్ ఆంజనేయులు, నాగార్జున విక్రమ్, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు జూపల్లి కోటేశ్వరరావు జగన్ పార్టీ నాయకులు తెనాలి రవిబాబు, మాజీ సైనికుల వెంకటస్వామి, దర్శి మండల బాధ్యులు కొడవటికోటేశ్వరరావు, ముండ్లమూరు బాధ్యులు ఆర్ బాబురావు, దర్శి మండల బాధ్యులు ఎం నాగేశ్వరరావు, కోనేటి శ్రీను, లోకసాన్ రత్నం, కురిచేడు మండలం బాధ్యులు మన్నే కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

జయరావు మృతి పట్ల వేగేశన నివాళి

విశాలాంధ్ర - పిట్టలవానిపాలెం : మండల తెలుగుదేశం పార్టీ మహిళా అధ్యక్షురాలు సౌపాటి గ్లోరి ఎనియట్ మామయ్య సౌపాటి జయరావు ఆదివారం మృతి చెందారు.విషయం తెలుసుకున్న బాపట్ల నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి వేగేశన నరేంద్ర వర్మ అయన మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.అలాగే కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజే శారు. వేగేశన వెంట మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.